హైదరాబాద్ వార్త

## 15వేల గ్రీన్ విత్తన గణేశ విగ్రహాల పంపిణీ

**గచ్చిబౌలి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా 15వేల పైచిలుకు గ్రీన్ విత్తన గణేశ విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు రీసస్టైనబులిటీ ప్రకటించింది. బంకమట్టితో రూపొందించిన వినాయక విగ్రహం, సేంద్రీయ ఎరువు, సీడ్ బాల్ మిలితమై ఉంటుందని, ఇంట్లోని పూల కుండీలలో నిమజ్జనం చేయడంతో కొత్త మొక్క ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. మంగళవారం నుంచి సెప్టెంబరు 2వ తేదీ వరకు రీసస్టైనబులిటీ, బిగ్ ఎఫ్ఎంల ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా బంకమట్టి వినాయక విగ్రహాల పంపిణీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం రాయదుర్గంలోని మైహోం భుజా ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక గేటెడ్ కమ్యూనిటీ వాసులకు విగ్రహాలను పంపిణీ చేశారు. అనంతరం వినాయక విగ్రహాల పంపిణీ రథాని ్న ప్రముఖ నటుడు, రచయిత తనికెళ్ల భరణి, నటి మధుషాలినీ ముఖ్య అతిధులుగా హాజరై జెండా ఊపి ప్రారం భించారు. అనంతరం రీసస్టైనబులిటీ ఆధ్వ ర్యంలో వ్యర్థాల సేకరణ కోసం ఏర్పాటు చేసిన అక్రి యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తనికెళ్ల భరణి మాట్లాడుతూ ప్రక ృతి నుంచి ... డు


గణేష్ విగ్రహాల పంపిణీలో పాల్గొన్న తనికెళ్ల భరణి, మధుషాలినీ తదితరులు

మిగతా 3లో

# మరో ముగ్గురికి
# కరెంటు కాటు

### పండుగ వేళ నగరంలో వరుస విషాదాలు - రామంతాపూర్ దుర్ఘటన రెండో రోజే ఘోరం

**వినాయక ఏర్పాట్లు చేస్తూ విద్యుత్ షాక్**

**రెండు రోజుల్లో 8మందిని బలితీసుకున్న విద్యుత్ శాఖ నిర్లక్ష్యం**

**గుండెలవిసేలా రోదిస్తున్న బాధిత కుటుంబాలు**

**హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** విద్యుత్ శాఖ నిర్లక్ష్యం పండుగ వేళ నిండు ప్రాణాలను కాటేస్తోంది. ఏటా మాదిరిగానే భగవంతుని సేవలో తరిద్దామని ఉత్సాహంగా ఉత్సవ ఏర్పాట్లు చేస్తున్న వారి బతుకుల్ని విధి సమాధి చేసింది. మాటలకందని వరుస విషాదాలతో నగరం నివ్వెరబోయింది. రామంతాపూర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం మరువకముందే నగరంలో వేర్వేరు చోట్ల మరో అపశ్రుతి చోటుచేసుకుంది. మంగళవారం వినాయక నవరాత్రుల ఏర్పాట్లు చేస్తుండగా విద్యుత్ షాక్‌తో ముగ్గురు యువకులు మృతిచెందారు. కేవలం 2 రోజుల్లోనే కరెంట్ షాక్‌తో ఏకంగా 8 మంది మృత్యువాత పడ్డారు. మరొకరు ఆస్పత్రిలో ప్రాణాలతో పోరాడుతున్నారు.

కృష్ణాష్టమి రోజున ఆదివారం రాత్రి రామంతాపూర్‌లోని గోఖుల్‌నగర్‌లో శ్రీకృష్ణుని రథోత్సవం కార్యక్రమంలో విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే ఐదుగురు మృతి చెందగా.. ఆ ఘటనలో మరో నలుగురు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ఇక మంగళవారం చాంద్రాయణగుట్ట బండ్లగూడలో కరెంట్ షాక్‌తో ధోని (21), వికాస్ (20) మరణించారు. 22 అడుగుల వినాయకుడి విగ్రహాన్ని చంద్రాయణగుట్ట నుంచి పురానాపుల్‌కు తీసుకొని వెళ్తుండగా కరెంట్ వైర్లు తగిలాయి. వాటిని కర్రతో పక్కకు లేపుతున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు మరణించారు. మరో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వారిని ఒవైసీ దవాఖానకు తరలించారు. ఇక అంబర్‌పేటలో వినాయకుడి మండపానికి పందిరి వేస్తుండగా కరెంట్ తీగలను కట్టెతో పైకి లేపుతుండగా షాక్ తగిలి రామ్‌చరణ్(18)అనే యువకుడు కందపడి పోయాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇలా వరుసగా రెండు రోజుల్లో మూడు విద్యుత్ షాక్ ఘటనల్లో 8 మంది మృత్యువాత పడటంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయి.



బండ్లగూడలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన వికాస్, దోనీ (ఫైల్)




## ఎట్టకేలకు చలనం

**విద్యుత్ స్తంభాలపై కేబుళ్లు కట్ - ప్రభుత్వం కీలక నిర్ణయం**

**రంగంలోకి దిగిన అధికారులు**

**హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యుత్ స్తంభాలపై ఉండే కేబుళ్లను కట్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఎనిమిది మంది చనిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఈ అంశాలపై సమీక్షించిన భట్టి.. తక్షణమే కేబుళ్లను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు కేబుళ్లను కట్ చేస్తున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్ల వద్దని విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు సూచించారు. వర్షాలు పడే సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వివిధ డివిజన్‌లలో కరెంటు స్తంభాలకు ప్రమాదకరంగా వేలాడుతున్న కేబుళ్లను అధికారులు తొలగించే పనిలో పడ్డారు. ఉప్పల్, రామాంతాపూర్, అంబర్‌పేటలోనే కాకుండా నగరవ్యాప్తంగా విద్యుత్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

**పెల్లుబుకుతున్న జనాగ్రహం**

విద్యుత్ శాఖ నిరక్ష ్ష్యం వల్లే చనిపోయారంటూ.. స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ సీఎండీని అడ్డుకున్నారు. మరోవైపు మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రజాప్రతినిధులు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అయితే ఘటనకు బాధ్యులెవరైనా..ఎవరి నిరక్ష ్ష్యమైనా.. అప్పటి వరకు ఎంతో ఉత్సాహంగా ఉత్సవంలో పాల్గొన్న తమ వారు ఇక లేరనే విషయాన్ని బాధిత కుటుంబాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. గుండెలవిసేలా రోదిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యుత్ శాఖ

మిగతా 3లో

**వీడని మిస్టరీ..**

## 15 కత్తి పోట్లు!

**బాలిక హత్య కేసులో పోస్టుమార్టం నివేదిక వెల్లడి**

**24 గంటలు గడుస్తున్నా లభించని నిందితుడి ఆచూకీ**



**మూసాపేట్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** కూకట్‌పల్లిలో జరిగిన 11 ఏళ్ల బాలిక మర్డర్ మిస్టరీ విడటం లేదు. సంఘటన జరిగి 24 గంటలు గడుస్తున్నా నిందితుడి జాడ గుర్తించలేకపోయారు పోలీసులు. ఏదైనా ఘటన జరిగితేనే అక్కడికి చేరుకొని హడావిడి సృష్టించే ఖాకీలు మిగతా సమయాల్లో కనబడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం రాజకీయ నాయకులు, బడా బాబులు, సెలబ్రిటీలు, ఉన్నతాధికారుల సేవలకే పరిమితమవుతున్నారని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. నిందితులను గుర్తించడానికి పోలీసులు ఆధారపడేది కేవలం సీసీ కెమెరాలపైనేనే? ఇతర మార్గాల ద్వారా నిందితులను పట్టుకోరాదా? మరీ గతంలో సీసీ కెమెరాలు లేనప్పుడు కేసులు ఎలా పరిష్కారించారు? ఇలా ప్రజలు అనేక అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. నాలుగో అంతస్తులో ఉన్న బాలికని ఇంట్లోకి వెళ్లి మరీ హత్య చేశారంటే.. రాబోయే రోజుల్లో బయట తిరిగే బాలికలు, మహిళల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు వ్యవహరిస్తున్న తీరు హాస్యాస్పదంగా ఉందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాగా, కూకట్‌పల్లిలో దారుణ హత్యకు గురైన బాలికపై దాదాపు 15 కత్తిపోట్లు ఉన్నట్టు పోస్టుమార్టం రిపోర్ట్‌లో వెల్లడైంది. సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలతో కొంత పురోగతిని సాధించినప్పటికీ అవి పక్కా నిందితుల ఆచూకీని చూపించలేకపోతుండడంతో ఇతర కోణాలపై దృష్టి పెట్టారు. సహస్రను వదిలి తల్లిదండ్రులు ఇంట్లో నుంచి వెళ్లిన గంట తర్వాత 10.30 నుంచి 11 గంటల మధ్యలో చంపేశారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ విషయంలో కూకట్‌పల్లి పోలీసులు అనుమానితున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలియవచ్చింది. అదే భవనంలో అద్దెకు ఉంటున్న ఒడిశాకు చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. అతను గత రెండేండ్లుగా ఉద్యోగం లేకుండా ఇంట్లోనే ఉంటున్నాడని సమాచారం. ఈ కేసు మిస్టరీని ఛేదించేందుకు సైబరాబాద్ పోలీసు ఉన్నతాధికారులు పలు టీంలను రంగంలోకి దింపారు. దర్యాప్తు వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు. త్వరలోనే నిందితులను పట్టుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసు అధికారులు చెప్తున్నారు.


నిమజ్జనం కార్యాచరణ బుక్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నంప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, డిజెపి,జితేందర్, సిపి ఆనంద్, కమిషనర్ కర్ణన్ తదితరులు

**హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా**

## గణేశ ఉత్సవాలు

**ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశం**

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరిగేలా చూడాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈమేరకు మంగళవారం ఎంసి ఆర్‌హెచ్‌ఆర్‌డి లో నిర్వహించిన గణేష్ ఉత్సవాలు సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర రాజధానిలో ఒక పెద్ద వేదికగా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు చేపట్టనుండటంతో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్న పనుల ఏర్పాట్లు పక్కాగా, వేగవంతంగా జరగాలని దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రమంతటా వర్షాలు అధికంగా కురుస్తున్నందున ముఖ్యంగా యువత గణేష్ విగ్రహాలు వాహనాల ద్వారా తీసుకువెళ్లే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే నిర్వాహకులు కూడా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వం గణేష్ మండలమాలకు ఉచిత విద్యుత్ అందిస్తుందని, జిహెచ్ఎంసి ద్వారా రోడ్లు, వీధిలైట్లు, చెరువులు కుంటల్లో నీళ్ల నింపటం, పారిశుద్ధ్య పనులు, మొబైల్ టాయిలెట్లు తదితర పనులు చేపట్టడం జరుగుతుందని మంత్రి వివరించారు. ముఖ్యంగా ఖైరతాబాద్, బాలాపూర్ గణేష్ విగ్రహాలు అతి పెద్దవిగా ఉండడంతో విగ్రహాల ఏర్పాటు, నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు అలాగే సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికలతో కార్యక్రమాలు నిర్వహించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అలాగే విద్యుత్ వలన జరిగే నష్టాలపై కరపత్రాలను, గోడ పత్రికలను ప్రతి మండపంలో అందించాలని సూచించారు. నిమజ్జనం రోజు చెరువుల వద్ద కుంటల వద్ద క్రేన్ల ఏర్పాటు తో పాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని అలాగే అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉండాలని అన్నారు. మేయర్ గద్వాల విజయలక్ష్మీ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల నిర్వహణలో జీహెచ్ఎంసీది కీలక పాత్ర అని అన్నారు.

జిహెచ్ఎంసి పరిధిలో చేపట్టే పనులను పర్యవేక్షిస్తూ, లోటుపాట్లు సమీక్షించుకుంటూ గత సంవత్సరం కంటే వైభవంగా వేడుకలు జరిగేలా చూస్తామని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఉత్సవ సమితి సభ్యులు లిఖిత పూర్వకంగా తనకు గాని, కమిషనర్ కు గానీ తెలిజజేయాలని తెలిపారు. ఈసందర్భంగా గణేష్ నిమజ్జనం కార్యాచరణపై రూపొందించిన బుక్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిజిపి డాక్టర్ జితేందర్, పర్యావరణ మరియు అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నదీమ్ అహ్మద్, అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, సిపి లు సివి ఆనంద్,సుధీర్ బాబు, అవినాష్ మొహం తీ, అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సిఎండి ముష్రాఫ్ అలీ, తెలంగాణ సాంస్కృతిక సారథిశాఖ సంచాలకులు హరికృష్ణ, జిల్లా కలెక్టర్లు హరి చందన దాసరి, నారాయణరెడ్డి, మను చౌదరి వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ


నోటిసులు ఇచ్చాక చాక చాక సాగుతున్న షెడ్డు నిర్మాణం దృశ్యం

## అంతా ఉత్తుత్తి నోటీసులే..!

**-లెక్క చేయని కబ్జాకోరులు**

**-యదేచ్ఛగా అక్రమ షెడ్డు నిర్మాణం**

**-పట్టించుకోని అధికారులు**

**-చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**

**అత్తాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ఎక్కడైనా మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి ఆ వెంటనే సంబంధిత అధికారులు చర్యలు చేపడతారు... కానీ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మాత్రం అధికారులు నోటసులు ఇచ్చాక పనులు చక చక సాగిపోతుంటాయి. ఇందుకు టౌన్ ప్లానింగ్ అధికారులే కారణమంటూ తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై కొరడా ఝళిపించాల్సిన జిహెచ్ఎంసి అధికారులు చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారని ఎవరైనా అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేస్తే నామ మాత్రం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నట్లు టౌన్ ప్లానింగ్ అధికారులపై ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

**గగన్ పహాడ్‌లో అడ్డగోలుగా అక్రమ షెడ్ల నిర్మాణం**

సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్‌లో జిహెచ్ఎంసి నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా యదేచ్ఛగా అక్రమంగా షెడ్లను నిర్మిస్తున్నారు.చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. ఓ యజమాని సుమారు 600 గజాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా షెడ్డు నిర్మాణం చేస్తున్నప్పటికీ వారం క్రితం నోటీ సులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. దీంతో అధికారుల తీరుపై స్థానికుల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**నోటీసులు ఇస్తే మాకేంటి ..**

గగన్ పహాడ్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా షెడ్లు నిర్మిస్తున్న అంశంపై ఈ నెల 11 వ తేదీన వార్తలో కమిషనర్ సార్ మీరైనా జూలు విధిస్తారా అనే కథనం ప్రచురమైంది.

తర్వాత రోజు టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీధర్ స్పందించి వాటిపై చర్యలు తీసుకుంటున్నట్లు ఆ షెడ్డుకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. అయితే నోటుసులు ఇచ్చి వారం రోజులైనా గడవకముందే సదరు యజమాని నోటీసులు ఇస్తే మాకేంటి అన్నట్లుగా వ్యవహరిస్తూ అక్రమ నిర్మాణాన్ని చక చక సాగిస్తున్నాడు.అనుమతులు లేని ఎలాంటి అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చినంత మాత్రాన అనుమతులు రావు అన్నది జగమెరిగిన బహిరంగ రహస్యమే. సదరు నోటీసు అందుకున్న వ్యక్తులు మున్సిపల్ నోటీసులను తుంగలో తొక్కి నిర్మాణం చేపడుతుండడం వెనక అంతర్యమేంటో స్థానికులకు అర్థం కావడం లేదు. ఈ విషయంపై సర్కిల్ టౌన్‌ప్లానింగ్ ఎసిపిని ఫోన్‌లో సంప్రదించగా స్పందన ఇవ్వలేదు.


మైత్రివద్ద డ్రైన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, జోనల్ కమిషనర్ అనురాగ్‌జయంతి

## నాలా పునర్నిర్మాణానికి ప్రణాళికలు

**ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ కర్ణన్ ఆదేశం**

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** మైత్రివనంలో ఉన్న ప్రస్తుత డ్రైన్ రీ - మోడలింగ్ (నాలా పునర్నిర్మాణం)కు ప్రణాళికలు సిద్ధం చేయాలనీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మైత్రీవనం వద్ద ఉన్న నాళాను ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్, సాంకేతిక కన్సల్టెంట్ లతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతానికి వర్షపు వరదనీరు ప్రవాహంలో ఏర్పడుతున్న ప్రతిబంధకాలు, సమస్యలను అధిగమించే పరిష్కార మార్గాలపై ఇంజనీరింగ్ అధికారులు, కన్సల్టెంట్ లతో కమిషనర్ చర్చించారు. ప్రజా భద్రత, ఆస్తుల పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని వర్షపు వరదనీరు ప్రవాహం సజావుగా సాగేలా సమర్థ వరద నిర్వహణకు వీలుగా నాళా నిర్మాణాన్ని పునర్నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.

## 18 కిలోల గంజాయి స్వాధీనం

**విక్రయిస్తున్న తల్లి, కొడుకులు**

**పోలీసులకు చిక్కి కటకటాలపాలు**


మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న సెంట్రల్ జోన్ డిసిపి కె.శిల్పవల్లి

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** గంజాయి మహమ్మరిని అంతమొందించేందుకు పోలీసులు విశ్వప్రయత్నం చేస్తున్నారు. నగరవ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తూ పట్టుబడిన నిందితుల తాటా తీస్తున్నారు. తాజాగా గంజాయి విక్రయిస్తున్న తల్లి కొడుకులను దోమలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు మంగళవారం గాంధీనగర్ ఏసీపీ యాదగిరి, దోమలగూడ ఎస్‌హెచ్‌వో శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లి తన కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే.. మహారాష్ట్ర ఔరంగబాద్‌కు చెందిన కోమల్ సోమినాథ్ పవార్(23), సాహిల్

మిగతా 3లో

## మండపాలకు విద్యుత్ సిబ్బంది ద్వారానే కనెక్షన్ పొందాలి

**ఎదైనా ఎమర్జెన్సీ ఎంటే వెంటనే 1912కు కాల్ చేయాలి**

**నిర్వాహకులకు సిఎండీ ముషారఫ్ ఫరూఖీ సూచన**

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగ సందర్భముగా గణేష్ విగ్రహాల తరలింపులోగాని, మండపాల వద్ద విద్యుత్ సరఫరా పట్ల అప్రమత్తంగా ఉండాలని టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండీ ముషారఫ్ ఫరూఖి మండప నిర్వాహకులను, సాధారణ ప్రజలను కోరారు. ఈ నెల 27నుంచి వినాయక చవితి ఉత్సవాల సందర్భముగా విగ్రహాలు తరలించే రహదారుల్లో విద్యుత్ నెట్‌వర్క్ పరంగా ఎలాంటి లోపం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ఇప్పటికే ప్రమాదకరంగా

మిగతా 3లో



ఆటోలకు పూజలు చేస్తున్న గాంధీ

## సిఎన్‌జి ఆటోలను సద్వినియోగం చేసుకోవాలి

**కెపిహెచ్బి కాలనీ, ఆగస్టు 19, ప్రభాతవార్త :** సిఎన్‌జి సబ్సిడీ స్కీంలో భాగంగా మంజూరైన ఆటోలను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మంగళవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని షంషీగూడ, శ్రీనగర్ కాలనీలకు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని జీవనోపాధి మెరుగుపరుచుకోవాలని కోరారు. ఒకొక్కరికి రూ.2.4 లక్షలు సబ్సిడీ కింద మాఫీ అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారెళ్ళ శ్రీనివాసరావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పురెందర్ రెడ్డి, మల్లయ్య, పవన్ గౌడ్, కాజా, శ్రీనగర్ కాలనీ అధ్యక్షుడు వీరన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



స్థానిక నాయకులతో కలిసి పరిశీలిస్తున్న బండి రమేష్

## వర్షాలకు దెబ్బతన్ని ఇళ్లకు ఆర్థిక సాయం

**కెపిహెచ్బి కాలనీ, ఆగస్టు 19, ప్రభాతవార్త :** గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చాలా ప్రాంతాల్లో కొన్ని నివాసాలు దెబ్బతిన్నాయి. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ ప్రభాకర్ రెడ్డి నగర్‌లో చంద్రకళ అనే మహిళ ఇల్లు పాక్షి కంగా ధ్వంసం అయింది. టిపిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్ మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఇంటి పునర్నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇంటి పథకంలో ఆర్థిక సహాయం చేయనున్నట్టు రమేష్ పేర్కొన్నారు.



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

## వైభవంగా శ్రీవారి కళ్యాణోత్సవం

**కెపిహెచ్బి కాలనీ, ఆగస్టు 19, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ వెంకటేశ్వర నగర్‌లో భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి 24వ కళ్యాణ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావుతోపాటు కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్య నారాయణ, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## చెన్నాం చెరువు ముంపు సమస్యకు పరిష్కారం

**దుండిగల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ఈ వర్షాకాలంలో ప్రజలకు, రవాణాకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళ వారం మల్లంపేటలోని చెన్నాం చెరువు అలుగు నుండి ఎక్కువగా రోడ్డు మీదకు వచ్చిన నీటి ప్రవాహాన్ని బయటకు మళ్లించారు. ఎక్కడైనా వర్షపు నీరు ఎక్కువగా నిల్వ ఉన్న, చెట్లు రోడ్డు అడ్డంగా విరిగిపడిపోయినా, పాత ఇల్లు కూలిపోయే పరిస్థితిలో ఉన్న, కరెం టు తీగలు, స్తంభాలు ప్రమాద పరిస్థితిలో ఉన్న, మున్సిపల్ మూన్‌సూన్ హెల్ప్ డెస్క్ నెంబర్ 7995824443లో సంప్ర దించాలని కమిషనర్ కోరారు.

## మనస్తాపంతో చెరువులో పడి ఆత్మహత్య

**దుండిగల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మృతుడు మల్లంపేటకు చెందిన తలారి కృష్ణ (54)గా గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం కృష్ణ మద్యానికి బానిసై తరచూ కుటుంబ సభ్యులతో గొడవపడేవాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 17న ఉదయం ఇంట్లో గొడవపడి కుటుంబ సభ్యులకు చెప్పకుండా బయటకు వెళ్లాడు. ఇంటికి రాకపోగా ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఈ నెల 18న దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మృతుడు మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పి.సతీష్ తెలిపారు.



మృతిచెందిన తలారి కృష్ణ

## మండపాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

**బేగంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త :** గణేష్ మండపాల నిర్వహ కులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని మహంకాళి ఎసిపి సైదయ్య కోరారు. మంగళవారం గణేష్ మండపాల నిర్వహకులతో విశ్వకర్మ భవన్‌లో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ కె.పరుశురాం ఎస్సైలు గణేష్ మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.

సిఎం ప్రజావాణికి 386దరఖాస్తులు

**బేగంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన సిఎం ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి 386 దరఖాస్తులు అందాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి తెలిపారు. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలు పరిష్కరించారు. స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు.

## డా. సముద్రాలకు కె.వి.రాఘవాచార్య స్మారక పండిత పురస్కార ప్రదానం

**రవీంద్రభారతి, ఆగస్టు 19 ప్రభాతవార్త ;** ప్రముఖ సాహితీమూర్తి కె.వి.రాఘవాచార్య స్మారక పండిత పురస్కారం మహామ హోపధ్యాయ డా. సముద్రాల వెంకట రంగరామానుజాచార్య స్వామికి ప్రదానం చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వ పూర్వ సల హాదారునడా. కె.వి.రమణాచారి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో సాధన సాహితీ స్రవంతి, తిరు మల చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో బుధవారం రాత్రి జరుగబోయే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి విచ్చేసి సభాధ్యక్షుడు డా. పెరుంబుదూరు శ్రీరంగాచార్యులు. విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి, సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, ఆచార్య పిల్లలమర్రి రాములు మహామహోపధ్యాయ డా. దోర్బల ప్రభా కరశర్మ, డా. సిహెచ్.లక్ష్మీనాధాచార్యులు, సాధన నరసింహాచార్య తదితరులతో కలిసి ఈ పురస్కారం ప్రదానం చేస్తారని తెలిపారు. అనంతరం ప్రముఖ వర్తమాన యువ ప్రవచనకర్త డా. గంగిశెట్టి లక్ష్మీనారాయణను ఘనంగా సత్కరించి డా. కె.వి.రమణాచారి స్ఫూర్తి పురస్కారం 2025 ప్రదానం చేస్తారని తెలిపారు.

# రోడ్డెక్కిన విద్యాశాఖ వివాదం

### ఎంఈవో కార్యాలయం ఎదుట కూకట్‌పల్లి ఉపాధ్యాయుల నిరసన

### తమ ఎంఈవో కార్యాలయం నుంచి బాలనగర్ ఎంఈవో ఖాళీ చేయాలని డిమాండ్



ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు

**కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 19, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి, బాలానగర్ మండల విద్యాధికారుల (ఎంఈఓ) పంచాయతీ చిలికి చిలికి గాలివానగా మారింది. మండల విద్యాధికారి కార్యాలయాన్ని తమ ఎంఈఓకు అప్పగించాలని కోరుతూ మంగళ వారం కూకట్‌పల్లి మండల ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్‌పల్లి పరిధిలో గల మండల విద్యాధి కార్యాలయం ఎదుట ఆందో ళన చేశారు. కూకట్‌పల్లి మండలానికి చెందిన ఎంఈవో కార్యాలయంలో గత కొంత కాలంగా బాలనగర్ ఎంఈఓ తిష్ట వేశారు. దీంతో కూకట్ పల్లి మండలానికి ఎంఈఓ కార్యా లయం ఉండి కూడా లేనట్లే అయింది. కూకట్‌పల్లి మండల పరిధి లోగల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఉపాధ్యాయులకు అందించే బోధన సామాగ్రి, డిజిటల్ యంత్ర పరికరాలు పెట్టుకో వడానికి కార్యాలయం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. తమకు సంబంధించిన ఫైళ్లు జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కూకట్‌పల్లి ఎంఈఓ కార్యాలయానికి పోస్టల్ ద్వారా వస్తాయని, డోర్ లాక్ అయివుండటంతో తిరిగి వెనక్కి పంపేస్తు న్నారని ఉపాధ్యాయులు తెలిపారు. అత్యవసర సమావేశాల ఏర్పాటుకు కనీసం కార్యాలయం లేకవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని ఆందో ళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఉన్నతా ధికారలు జోక్యం చేసుకోకపోవడంతో తాము నిరసనను తెలపాల్సి వచ్చిందన్నారు.



స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సినినటుడు తనికెళ్ల భరణి

## క్రమశిక్షణే ఎదుగుదలకు సోపానం

-సినినటుడు తనికెళ్ల భరణి

**హైదరాబాద్ ఆగస్టు19,ప్రభాతవార్త :** విద్యార్థుల క్రమశిక్షణను అలవర్చుకోవాలని సినినటుడు తనికెళ్ల భరణి పేర్కొన్నారు. మంగళవారం షేక్ పేట్ లోని జి. నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో బి.టెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఒరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు, కవి, నాటక రచయిత తనికెళ్ల భరణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... ఉదయనే లేచే అలవాటు క్రమశిక్షణతోనే సాధ్యమని, ముఖ్యంగా రాత్రివేళల్లో ఎలక్ట్రానిక్ పరికరాలను పరిమితంగా వాడడం ఎంతో అవసరమని సూచించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, జీవితంలో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు, దృక్పథం ఎలా పెంపొందించుకోవాలో విలువైన సూచనలు ఇచ్చారు.జిఎన్ఐటిఎస్ అధ్యక్షులు జి రాఘవ రెడ్డి, ఉపాధ్యక్షురాలు విద్య రెడ్డి, ప్రిన్సిపాల్ డా. కె. రమేశ్ రెడ్డి, ఉపాధ్యాయులు ,తదదితరులు పాల్గొన్నారు.



ఫొటోగ్రాఫర్లను సత్కరిస్తున్న స్కైఫౌండేషన్ అధ్యక్షులు వై.సంజీవకుమార్

## సమాజాన్ని కదిలించే శక్తి ఫొటో గ్రాఫర్‌దే

**ముషీరాబాద్, ఆగస్ట్ 19, ప్రభాతవార్త:** ఒక్క క్లిక్‌తో సమాజాన్ని కదిలించే శక్తి ఫొటోగ్రాఫర్‌కి మాత్రమే ఉందని స్కైఫౌండేషన్ అధ్యక్షులు వై.సంజీవకుమార్ అన్నారు. మంగళవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వివిధ పత్రికలలో విశిష్ట సేవలు అందిస్తున్న ఫొటోగ్రాఫర్లను స్కైఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్కైఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు ఓ.పావనితో కలసి ఆయన ఫొటో గ్రాఫర్లను శాలువాలతో సత్కరించి, మెమెంటోలు, సర్టిఫికెట్లు అందచేశారు.

## యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన

**అత్తాపూర్ ఆగస్టు19,ప్రభాతవార్త :** యాంటీ ర్యాగింగ్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రాజేంద్రన గర్‌లోని వ్యవసాయ కళాశాలలో ర్యాగింగ్ పై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ సబ్ ఇన్స్పెక్టర్లు కిషోర్, రాజకుమార్, భాను ప్రకాష్ హాజరై ర్యాగింగ్ పాల్పడటం వల్ల విద్యార్థులపై తీసుకునే చర్యలు, వాటి నివారణ కోసం ఉన్న చట్టాలు, వాటికి విధించే శిక్షలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్ కు పాల్పడితే జరిగే పరిణామాలపై వారికి వివరించారు. కళాశాల అసోసియేన్ డాక్టర్ గోవర్ధన్ మాట్లాడుతూ... జూనియర్ విద్యార్థులతో స్నేహ పూర్వకంగా మెలగాలని చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాలలోనీ వివిధ విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, ఓఐఎస్‌పి తదితరులు హాజరయ్యారు. విద్యార్థులకు పోస్టర్ మేకింగ్, స్లొగన్స్ రైటింగ్, ఎస్సే రైటింగ్ అంశాలలో పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.

## ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

**ముషీరాబాద్, ఆగస్ట్ 19, ప్రభాతవార్త:** ముషీ రాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివి జన్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా ముగి శాయి. ఈ సందర్భంగా పలు చోట్ల శ్రీకృష్ణ విగ్రహాలను ఊరేగించటంతో పాటు, ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలకు అఖిల భారత యాదవ మహాసభ ప్రధాన కార్య దర్శి ఎడ్ల హరిబాబు యాదవ్ హాజరవగా, ఆయ నను నిర్వాహకులు శాలువాలతో సత్కరించారు.



గుడిమల్కాపూర్‌లో క్యాండిల్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

## ఉద్యమంలా ఓట్ అధికార్ యాత్ర

**మెహిదీపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త :** దేశంలో ప్రజాస్వామ్యానికి రక్షణ లేకుండా పోయిందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిపక్షాలపై ఉందని కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్ చార్జ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఉస్మాన్ బిన్ అన్నారు. ఓటర్ల జాబితా లో లోపాలపై ఈసీ, అధికార పార్టీ బిజెపిపై నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం కాంగ్రెస్ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు బిజ్జ దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో గోల్కొండ దేవాలయ చైర్మన్ కొండెపూడి చంటిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులను సత్కరించుకోవడం గొప్ప సంప్రదాయం



చిత్రకారులను సత్కరిస్తున్న డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ జగన్నాథరెడ్డి

**చిక్కడపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** కళాకారులను, చిత్రకారులను సత్కరించుకోవడం గొప్ప సంప్రదాయమని డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ బి.జగన్నాథరెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ స్త్రీ సేవా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ గురజాడ శోభాపేరిందేవి ఆధ్వర్యంలో 'పల కలపై పురాణ చిత్రాలు చెక్కే శిల్పి' వంగీపురం శరణ్‌కుమార్‌కు సత్కరించే కార్యక్రమం చిక్కడ పల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో భీమన్న సాహితీ నిధి చైర్మన్ హైమావతి భీమన్న అధ్యక్షతన జరగింది. ఈ సందర్భంగా శరణ్‌కుమార్‌ను సత్కరించిన అనంతరం జగన్నాథరెడ్డి మాట్లాడుతూ పలకలపై పురాణ చిత్రాలను తీర్చిదిద్దడం ఎంతో గొప్ప విశేషమని, శరణ్‌కుమార్‌కు మంచి భవిష్యత్తు రాబోయేకాలంలో మరిన్ని అపురూపమైన కళాఖండాలను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిథిగా విశ్రాంత ప్రాచా ర్యులు డాకన్టర్ బ్రాహ్మణపల్లి జయరాములు, సాహితికిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బా రావు, పొత్తూరి జయలక్ష్మి, అభినందన సాంస్కృ తిక సంస్థ స్థాపక కార్యదర్శి డాక్టర్ ఇ.భవాని, నిర్వాహక సంస్థ కార్యదర్శి డి.హేమలత తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ గాంధీ, కనకభూషణం,డా.లక్ష్మీ, డా.సుమ తదితరులు

## అనైతిక పద్ధతులు తగ్గించేందుకు డిఎన్ఏ, ఫింగర్‌ప్రింట్ విధానం

### జీనోమ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గాంధీ

**హైదరాబాద్, ఆగస్టు 19,ప్రభాతవార్త:** పునరుత్పత్తి సాంకేతిక పరిజ్ఞానాలలో అనైతిక పద్ధతులను తగ్గించడానికి ట్రూత్ ల్యాబ్స్ జీనోమ్ ఫౌండేషన్ సంయుక్తంగా డిఎన్ఏ ఫింగర్ ప్రింట్ విధానం ద్వారా ఓ నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జరిగిందని చైర్మన్ డాక్టర్ గాంధీ తెలి పారు. సరోగసి వంటి సహాయక పునరావృత్తి సాంకేతికలో అనైతిక పద్ధతులను కూడా ఎదుర్కోవడానికి ఈ కార్యాచరణ ఉపయోగపడుతుందన్నారు. సంతానలేమితో బాధపడుతున్న తల్లితండ్రులను మోసం చేస్తూ వారి నమ్మకం పైన లాభార్జన కు దారి చూస్తున్న ప్రైవేట్ క్లినిక్ లు పుట్టగొడుగులగా విస్తరిస్తున్నాయని దీని నిరోధిం చడానికి ఈ కార్యాచరణ ఉపయోగపడుతుందన్నారు. ఈ విషయంపై బంజారాహిల్స్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఐఎస్ఓ సర్టి ఫైడ్ సైన్స్ సంస్థ ట్రూత్ ల్యాబ్స్ శిశు జననలలో జీవ గుర్తింపు మోసాన్ని నిరోధించడానికి చట్టబద్ధంగా పరిష్కరించడానికి వేగవంతమైన డిఎన్ఏ పరీక్షలు అందిస్తున్నామని చెప్పారు. జన్యుపరమైన రుగ్మతలు లేకుండా ఆరోగ్యకరమైన శిశువులను ఆధునిక సౌకర్యాలతో నిపుణులైన సైంటిస్టులు, ఆసుపత్రి సిబ్బంది సహకారం తో అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా సంతాన లేమి తల్లిదండ్రుల పిల్లలకు జన్మనివ్వాలనే కలలను కాపాడుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో జీనోమ్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కనక భూషణం, డాక్టర్ లక్ష్మి మ్మ చిరు మామిళ్ళ, డాక్టర్ సుమ ప్రసాద్, డీఎన్ఏ ఎగ్జామినర్ డాక్టర్ విజయ్, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లి సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

**నిజాంపేట్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి అంబేద్కర్ కాలనీలో సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక సమస్యల సర్వే నిర్వహించడం జరిగింది. అనంతరం సమస్యల పరిష్కారం కొరకు మున్సిపల్ కమిషనర్‌కి స్థానిక సిఐటియు నాయకత్వం వినతిపత్రం ఇవ్వటం జరిగింది. కమిషనర్ సాబీర్ అలీ సమస్యల పరిష్కారం కొరకు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయ కులు ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ బాచుపల్లి 18, 19 డివిజన్స్ అంబేద్కర్ కాలనీ వాసులకు కేటాయించిన స్మశాన వాటిక కబ్జాకు గురి అవుతుందని, వెంటనే కబ్జా నుంచి స్మశాన వాటికను పరిరక్షించి, స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసి గేటును ఏర్పాటు చేయాల ని కోరారు. శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలైన విద్యుత్తు సరఫరా, లైట్లు, మంచినీరు , బోరు ఏర్పాటు చేసి స్నానపు గదులు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంత్యక్రియలు నిర్వహించుటకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. కాలనీలోని పబ్లిక్ బోర్ మోటారు గత నెల రోజులుగా పనిచేయటం లేదని, స్థానిక ప్రజానీకం నీటి సరఫరా లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. అంతేకాకుండా అంబేద్కర్ కాలనీలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. కాలనీలో కరెంట్ పోల్స్ 224, 225, 226 ఉన్న గల్లీలో సిసి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. రేణుక ఎల్లమ్మ టెంపుల్ రోడ్డు అస్తవ్యస్తంగా తయారయ్యి ప్రజలు తిరగటానికి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, గతంలో ఈ రోడ్డు శాంక్షన్ అయ్యి, శంకుస్థాపన చేసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించలేదన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణం కొరకు బడ్జెట్ కేటాయించి వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐటీయూ నాయకులు నీరుడి యాదయ్య, కర్రె నవీన్, కే ఆంజనేయులు, బైండ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖులకు 'మాతృవందనం' పురస్కారాలు

**చిక్కడపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** అభినందన సాంస్కృ తిక సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 'మాతృవందనం' వేడుకలను 21న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి డాక్టర్ ఇ.భవాని వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత్రి డి.కామేశ్వరికి మాదిరాజు వరలక్ష్మి(అభినందన భవాని మాతృమూర్తి)పేరుతో పురస్కారాన్ని, నిత్యసంతోషిణి, లావణ్యలత మాతృమూర్తి రామలక్ష్మి రంగాచార్యకు 'మాతృవందనం' పేరుతో సత్కరించబోతున్నట్లు వవివరించారు. దూరదర్శన్ పూర్వ సంచాలకులు డాక్టర్ పాలకుర్తి మధుసూదనరావు అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై పురుస్కారాలు ప్రదానం చేస్తారు. సభలో హైమావతి భీమన్న, జివిఎన్.రాజు, మాదిరాజు మధుసూదన్‌రావు, ఇందిరా విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 24న భజన పోటీల్లో పేర్ల నమోదుకు ఆహ్వానం

**మెహిదీపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త :** కార్వాన్‌లోని అన్నపూర్ణ దేవాలయ ప్రాంగణంలో ఈనెల 24న భజన భారతి మరియు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 33వ భజన మహోత్సవం సందర్భంగా భజన పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ భజన భారతి కార్యదర్శి జొన్న కంటి మధుసూదన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 13 సంవత్సరాల లోపు చిన్నారులకు గాన, నృత్య పోటీలను నిర్వహిస్తామన్నారు. పోటీలలో పాల్గొనదల్చే వారు సెల్ నెంబర్ 9398822069లో సంప్రదిం చాలని కోరారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న హన్మంత్‌రెడ్డి

## సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

**నిజాంపేట్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంగళ వారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

**నిజాంపేట్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న రాజీవ్ గృహకల్ప నుండి డబల్ బెడ్ రూమ్స్, శ్మశానవాటికకి వెళ్లే రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సిపిఎం పార్టీ నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం రోడ్డు నిర్మా ణాన్ని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి.బాలపీర్, పి.స్వామి, పి.భాస్కర్ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పటిష్టానికి చర్యలు తీసుకుంటున్నాం

**సైబరాబాద్ జోన్, ప్రతినిధి, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ఆల్విన్ క్రాస్ రోడ్స్ అతిథి బ్యాంకెట్ హాల్‌లో శేరిలింగంపల్లి బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ నెల 24న కేటీఆర్ అధ్య క్షతన జరగనున్న ఆత్మీయ సమావేశానికి సన్నాహకంగా ఈ సమా వేశం ఏర్పాటు చేశామని పార్టీ వర్గాలు తెలిపాయి. నియో జకవర్గం భవిష్యత్తు కార్యాచరణ, పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించామన్నారు. కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, రోజా దేవి, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పలువురు బిఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సిఎం సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి : తలసాని

**కంటోన్మెంట్, ఆగస్టు 19 ప్రభాతవవార్త:** ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యం చేయించుకోవాలని ఎమ్మె ల్యే తలసాని శ్రీనివాస్‌సూచించారు. ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 4.62 లక్షల విలువైన 15 చెక్కులను సనత్ నగర్ నియోజకవర్గంలోని లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలలో బిఆర్ఎస్ నాయకులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాగులు, హన్మంత్‌రావ్, మహేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఉద్యోగుల సంక్షేమానికి కృషి: శంకర్‌రావ్

**కంటోన్మెంట్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** రైల్వే ఉద్యోగుల కుటుంబాలకు ఎంప్లాయిస్ కో.ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (సీసీఎస్) ఎంతో కృషి చేస్తుందని దక్షిణ మధ్యరైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధా న కార్యదర్శి సి.హెచ్.శంకర్ రావ్, రైల్వే డిసిపిఓ సిద్దార్థ్ కాటీ తెలిపారు. రైల్వే ఆఫీసర్స్‌క్లబ్‌లో నిర్వహించిన జనరల్ బాడీ డెలి గెట్స్ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రైల్వే ఉద్యోగులు సీసీఎస్‌లో సభ్యత్వం తీసుకుంటే వారికి వారి కుటుంబ సభ్యులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. సీసీ.ఎస్ అధ్యక్షులు అధ్యక్షుడు చిలుక స్వామి మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి డెలిగెట్స్ సభ్యులు సమిష్టిగా సహకరించాలన్నారు. ఈ కార్య క్రమం లో మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు కె.శ్రీని వాస్, వి.ఎన్. మురళీ క్రిష్ణ, రాజేందర్, అంజయ్య, మురళీదరన్,జి. ఆర్ఎస్.రావ్ తదిత రులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న మాల మహానాడు జాతీయ నేత చెన్నయ్య తదితరులు

## ఎస్‌సి వర్గీకణకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

**అడ్డగుట్ట, ఆగస్టు 19 ప్రభాతవవార్త:** అజాద్ చంద్ర శేఖర్ నగర్‌కు చెందిన రమేశ్‌ను మాల మహానాడు సికింద్రాబాద్ అధ్యక్షులుగా నియ మితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని జాతీయ అధ్యక్షులు చెన్నయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబే ద్కర్ అలోచన విధానంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. ఎస్‌సి వర్గీకణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి.కోటేశ్వర్‌రావ్,రాంచందర్, సాయి నాథ్, బ్రహ్మయ్య, నర్సింహ్మ, నారాయణ, పుష్ప, భారతమ్మ తదిత రులు పాల్గొన్నారు.



ఈస్ట్ మారేడ్‌పల్లిలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ దీపిక తదితరులు

## పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**కంటోన్మెంట్, ఆగస్టు 19 ప్రభాతవవార్త:** మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులు త్వరిత గతిన పరిష్కరించాలని కార్పొరేటర్ కొంతం దీపిక కోరారు. మంగళ వారం ఆమె ఈస్ట్ మారేడ్‌పల్లి టీచర్స్‌కాలనీ రత్నదీప్ పరిసర ప్రాంతాల్లో జిహెచ్ఎంసి, జలమండలి అధికారులతో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో రోడ్లు, డ్రైనేజీలు సమస్యలు అస్తవ్యస్థంగా ఉన్నాయని, వాటిని తక్షణ పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధి కారులకు సూచించారు. ఇంజనీర్లు చంద్రశేఖర్, శ్రవంతి, హరిత పాల్గొన్నారు.

## 21న గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్

**హైదరాబాద్, ఆగస్టు 19,ప్రభాతవార్త:** విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలని కలలుకంటున్న విద్యార్థుల కొరకు యూని ఎక్స్‌పర్ట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21న సోమజిగూడలోని కార్యాలయంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించనున్నట్లు ఆపరేషన్స్ హెడ్ ఉమా తెలిపారు. అమెరికా, యూకే, కెనడా, ఆస్ట్రేలియాలో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఇది ఒక సువర్ణావకాశమని, ఈ ఫెయిర్‌లో 60కి పైగా విశ్వవిద్యాలయాలు పాల్గొననున్నాయని వివరించారు.

విద్యార్థులకు ఉచిత కౌన్సిలింగ్, ప్రాసెసింగ్, స్పాట్ అడ్మిషన్లు, 60 శాతం వరకు స్కాలర్షిప్‌లు లభిస్తాయని తెలిపారు. యూనివర్సిటీ ఎంపిక, అప్లికేషన్ వివరాలు, వీసా గైడెన్స్, మాక్ ఇంటర్వ్యూలపై అవగాహన కల్పించబడుతందని పేర్కొన్నారు

## బిజెపికి మహిళా శక్తి మరింత పెరగాలి

### బీజేపీ నేత డాక్టర్ గౌతమ్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** రాబోయే రోజులలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చెయ్యడమే లక్ష్యంగా పని చెయ్యాలని బిజెపి సీని యర్ నేత డా.ఎన్.గౌతమ్‌రావు పేర్కొ న్నారు. మంగళవారం బర్కత్ పురలోని బీజేపీ నగర కార్యాల యంలో నిర్వహించిన అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గ మహిళా మోర్చా సమా వేశానికి గౌతమ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా గౌతమ్‌రావు మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలో బిజెపిని మరింత బలోపేతం చేసేందుకు మహిళలంతా ముందుకు రావాలని ఆయన కోరారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి బిజెపిని పటిష్టం చెయ్యాలని గౌతమ్‌రావు పిలుపునిచ్చారు. అంబం పేట నియోజకవర్గంలోని మహిళలు అధిక సంఖ్యలో బిజెపిలో చేరేలా మహిళా మోర్చా నేతలు కృషి చెయ్యా లని సూచించారు. రాష్ట్రంలోనే బిజెపి బలంగా ఉన్న నియోజకవర్గాలలో అంబర్ పేట నియోజకవర్గం ఒకటని, మహిళలంతా కలిసి పనిచేస్తే బిజెపి మరింత శక్తివంతంగా తయారవు తుందని గౌతమ్‌రావు అన్నారు. ఈ సమావేశంలో నల్లకుంట కార్పొరేటర్ అమృత, మహిళా మోర్చా జిల్లా ప్రధా న కార్యదర్శి జ్యోతి, బిజెపి సీనియర్ నేతలు అజయ్‌కుమార్, శ్యామ్‌రాజ్, నందు, రవీందర్ గౌడ్ తదితరులు



మహిళా మోర్చా సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి సీనియర్ నేత డా.ఎన్. గౌతమ్‌రావు, చిత్రంలో కార్పొరేటర్ అమృత తదితరులు



గుడిమల్కాపూర్‌లో ముదిరాజ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న తలారి మల్లేష్, బండారి వెంకటేష్

**మెహిదీపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ముదిరాజ్ కులస్తులు ఐక్యంగా ఉం టూ నిరంతర పోరాటాల ద్వారానే తమ హక్కులు సాధించుకోగలుగుతారని గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ అన్నారు. కార్వాన్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు బండారి వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం ముది

## పోరాటాల ద్వారానే హక్కుల సాధన

రాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముది రాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని గుడిమ ల్కాపూర్‌లో ముదిరాజ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం ముదిరాజ్ జెండాను ఎగరవేశారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా తలారి మల్లేష్ ముది రాజ్, బండారి వెంక టేష్ ముది రాజ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని పార్టీల నేతలు ముది రాజులను రాజకీయంగా వాడుకుని వదిలే స్తున్నా రని, వారు కూడా రాజకీ యంగా అభివృద్ధి చెందటం కోసం సంఘటి తంగా కృషి చేయా లని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో ముదిరాజ్ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందిచడమే లక్ష్యం

**సైఫాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ కళాశాల లక్ష్యమని చైతన య్ హబ్ జూనియర్ కళాశాల ఛైర్మన్ వి.వి.హనుమంతరావు చెప్పారు. రాంకోఠిలోని జైన్ భవన్‌లో జరిగిన చైతన్య హబ్ జూనియర్ కళాశాల విద్యార్థుల 'ప్రెషర్స్ డే సెలబ్రేషన్స్' ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలతో అలరించారు. విద్యార్థుల ప్రతిభను ఛైర్మన్ అభినందించారు. ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపల్ కె.శంకర్, అధ్యాపక బ ృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిగరెట్లు లేవని చెప్పినందుకు యువతిపై దాడి

**బేగంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త :** సిగరెట్లు అడిగితే లేవని చెప్పిందని యువతిపై సమీప బంధువు దాడిచేసిన సంఘటన బేగంపేట పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కధనం మేరకు వివరాలిలా ఉన్నాయి.రసూల్‌పురా కృష్ణనగర్ నాలుగవ బ్లాక్‌లో నివాసం ఉండే షాజాబేగం హౌస్ కీపింగ్ పనులు నిర్వహిస్తుంటుంది.ఇదే క్రమంలో ఆమె దుకాణాన్ని కూడా నిర్వహిస్తుంది.ఈ నెల 17న గం 8.30నిల సమయంలో ఆమె కుమార్తె మహేక్‌బేగం (17)షాపులో ఉంది.ఇదే సమయంలో ఆమె బంధువు (షాజాబేగం చెల్లెలు అల్లుడు)అహ్మద్ మహేక్ బేగంను సిగరెట్ అడిగాడు. సిగరెట్లు లేవని ఆమె చెప్పడంతో అహ్మద్ కోపంగా మహేక్ బేగంను బయటకు లాక్కెల్లి కొట్టడం ప్రారంభించాడు.ఆ తర్వాత మరికొంతమంది అతని స్నేహితులు గుల్లు ఫౌజియా, గౌసియా, నౌషీన్‌లు కూడా ఆమెపై దాడి చేసి తీవ్రంగా కొట్టారు.ఈ ఘటనలో మహేక్ కంటికి గాయమైంది.ఈ ఘటనపై తన కుమార్తెపై దాడిచేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలంటూ షాజాబేగం బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 18 కిలోల గంజాయి స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

మహేష్ సలుంకే(18) వరసకు తల్లి కొడుకులు. వీరిద్దరూ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తు న్నారు. అయితే డబ్బు సంపాదిం చాలనే ఆశతో గంజాయి విక్రయించాలని నిర్ణయించుకున్నారు. పథకం ప్రకారం ఔరంగబాద్ నుంచి హైదరా బాద్ మీదుగా విజయవాడ వెళ్లి బాబు అనే వ్యక్తి వద్ద 18 కిలోల గంజాయిని కొనుగోలు చేసి తిరుగుపయనమయ్యారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం లిబర్టీ చౌరస్తాకి చేరుకొని ఔరంగబాద్ వెళ్లే బస్సు కోసం వేచిచూస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అనుమానస్పదంగా సంచరిస్తున్న వీరిద్దరిని దోమలగూడ పోలీసులు అదుపులోకి తీసుకొని, తనిఖీలు నిర్వహించి వారి వద్ద రూ. 4.50 లక్షల విలువ చేసే 18 కిలోల గంజాయి, 2 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.
నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ వెల్లడించారు. పరారీలో ఉన్న నిందితుడిని త్వరలోనే పట్టుకుం టామన్నారు.

## మార్ఫింగ్ చేసిన అశ్లీల ఫోటోలతో బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

**బేగంపేట, ఆగస్టు 19,ప్రభాతవార్త:** నువ్వు నా మాట వినక పోయినా,నాతో ఉండకపోయినా నీ ఫోటోలన్నీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసి వైరల్ చేస్తాను.నీ జీవితం నాశనం చేస్తా.నువ్వు ఎవరి వద్దకు వెళ్లలేవు,నీ ముఖాన్ని చూపించలేవు.అంటూ మార్ఫింగ్ చేసిన అశ్లీల ఫోటోలతో,వీడియోలతో ఓ యువతిని బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై బేగంపేట పోలీసుస్టేషన్ లో కేసు నమోదైంది.పోలీసుల కధనం మేరకు వివరాలిలా ఉన్నాయి.బేగంపేట ఇండియన్ ఎయిర్‌లైన్స్ కాలనీకి చెందిన యువతి (18) కామన్ లా అడ్మిషన్ టెస్ట్‌కి ప్రిపేర్ అవుతుంది.ఉత్తర ప్రదేశ్ హార్దోల్‌కు చెందిన అర్షద్‌ఖాన్ ఏఐ పరిజ్ఞానంతో మార్ఫింగ్ చేసిన ఆమె ఆశ్లీల ఫోటోలను వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తానంటూ కొద్ది రోజులుగా బెదిరింపులకు దిగుతున్నాడు.ఈ క్రమంలో యువతితో పాటు ఆమె సోదరుడికి కూడా ఆ ఫోటోలను పంపించి బ్లాక్ మెయిల్‌కు పాల్పడ్డాడు.ఆమెకు ఫోన్ చేసి నాతో రావాలి.నేను చెప్పినట్లు వినాలని,తనతో లైంగికంగా కలవాలని,వీటికి అంగీకరించకపోతే వీడియోలను ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానంటూ బెదిరించాడు.గడచిన రెండు సంవత్సరాలుగా ఆర్షద్ నుంచి ఎదురవుతున్న బెదిరింపులతో ఆమె మానసికంగా కుంగిపోయింది.మార్ఫింగ్ చేసిన అశ్లీల చిత్రాలు,వీడియోలను వైరల్ చేయకుండా ఉండాలంటే తన బంగారు చెవి పోగులను ఇవ్వాలని బలవంతం చేయగా ఆమె అందుకు ఒప్పుకుంది.కొన్ని నెలల తర్వాత మళ్లీ అతను బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించాడు.ఆమె సోదరుడితో పాటు వదినకు కూడా అసభ్యకరమైన మెసేజ్‌లు పంపుతుండటంతో అతని వేధింపులు తట్టుకోలేక ఆమె ఫోన్ కూడా పగుల గొట్టుకుంది.ఈ పరిస్థితి నుంచి తప్పించడానికి దూరంగా వెళ్లిపోవాలని కుటుంబసభ్యులపై కూడా వత్తిడి తీసుకు వచ్చింది.తన వద్దకు వచ్చేటప్పుడు ఇంటి నుంచి బంగారు ఆభరణాలు కూడా తీసుకురావాలని ఒత్తిడిచేయసాగాడు.ఇటీవల ఆమె సోదరుడిని తీవ్ర పదజాలంతో దుర్భాషలాడాడు.దీంతో అర్షద్ వేధింపులు తట్టుకోలేక బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 48 మందికి కీర్తి పురస్కారాలు

**నాంపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రతి ఏడాది వివిధ రంగాల్లో విశేషమైన కృషి చేసిన 48 మంది ప్రముఖులను కీర్తి పురస్కారాలతో సత్కరిస్తున్నది. ఇందులో భాగంగా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షుతన ఏర్పాటైన నిపుణుల సంఘం ఆయా రంగాలకు చెందిన ప్రముఖులను పురస్కార గ్రహీతలుగా ఎంపిక చేసింది. ఎంపికైన వారు మునిషడుగుల రాజారావు (ఆధ్యాత్మిక సాహిత్యం), వారణాసి వెంకటేశ్వర్లు (ప్రాచీన సాహిత్యం), కె.హరినాథ్ (సృజనాత్మక సాహిత్యం), సి.ఎస్.రాంబాబు (కాల్పనిక సాహిత్యం), ప్రభాకర్ మందార (అనువాద సాహిత్యం), ఎస్.రఘువర్మ (అనువాదం), గంగిశెట్టి శివకుమార్ (బాల సాహిత్యం), డా.వెలువొలు నాగరాజ్యలక్ష్మి, మంగారి హిమజ (ఉత్తమ రచయిత్రి), విల్సన్‌రావు కొమ్మవరపు, సయ్యద్ అనిఫ్ (వచన కవిత), ముంజనపల్లి వీరబ్రహ్మేంద్రాచారి, చింతోజు మల్లికార్జునచారి (పద్య రచన), పిన్నెంశెట్టి కిషన్ (కథ), ప్రభాకర్ జైని (నవల), మంగిపూడి రాధిక (హాస్య రచన), జ్యోతి రాణి (వివిధ ప్రకియలు), డా.దేశిరాజు లక్ష్మీనరసింహారావు (ఉత్తమ నాటక రచయిత), పి.వెంకటేశ్వర్‌రావు (ఉత్తమ నటుడు), మంగాదేవి (ఉత్తమ నటి), డా.రాయల హరిశ్చంద్ర (నాటకరంగంలో కృషి), డా.చిత్తర్వు మధు (జనరంజక విజ్ఞానం), డా.వి.త్రివేణి (పరిశోధన), ఆచార్య విజయలక్ష్మి (భాషా ఛందస్సు), ఆచార్య సి.హెచ్.సుశీలమ్మ (సాహిత్య విమర్శ), బులుసు అపర్ణ (అవధానం ), అయ్యగారి సీతారత్నం (మహిళాభ్యుదయం), హెచ్.హేమవతి (లలిత సంగీతం), రామలక్ష్మి రంగాచార్య (శాస్త్రీయ సంగీత విద్యాంసురాలు), కుమారి మంగ్లీ (జానపద గాయకురాలు), ఆచార్య పద్మాలయ (జానపద కళలు), పగిడిపాల ఆంజనేయులు (జీవిత చరిత్ర), పొత్తూరి సుబ్బారావు (పత్రికా రచన), రతన్‌కుమార్ (పేరణి నృత్యం), ఎ.వెంకట రామమోహన చలపతి శాస్త్రీ (కూచిపూడి నృత్యం), పాలకుర్తి రామమూర్తి (వ్యక్తిత్వ వికాసం), చెగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి (హేతువాద ప్రచారంలో కృషి), ఆచార్య సి.మురళికృష్ణ (గ్రంధాలయ సమాచార విజ్ఞానం), సుధాకర్‌గౌడ్ (గంథ్రాలయ కర్త), వి.ఎస్.రాజ్యలక్ష్మి (సాంస్కృతిక సంస్థ నిర్వహణ), డా.ఎస్.మనోహర్‌రావు (ఇంద్రజాలం), షేక్ సుభాని (కార్టూనిస్టు), పండితారాధ్యులు వీరేశలింగం (జ్యోతిషం), పాతూరి మహేందర్‌రెడ్డి (ఉత్తమ ఉపాధ్యాయులు), కంటి నరసింహులు (చిత్రలేఖనం), నందకిషోర్ (వచన కవిత-45 సం..లోపు వారికి), పిల్లిట్ల ముకుందం (జానపద కళలు), ఇరువింటి వెంకటేశ్వరశర్మ (గజల్) ఉన్నారు. ఒక్కొక్కరికి 5,116 రూపాయల నగదుతో సత్కరిస్తామని రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు.

# సిరికొండకు ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డు

**హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** అట్టడుగుస్థాయి నుంచి వచ్చి గొప్పస్థాయి చేరుకున్న సిరికొండ మధుసూదనాచారి అభినందనీయులు అని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. మంగళవారం శృతిలయ ఫౌండేషన్, సీల్‌వెల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం తెలంగాణ పోలీసుహౌజింగ్ కార్పొరేషన్ పూర్వ ఛైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త అధ్యక్షతన జరిగింది. శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి గాయనీ ఆమని నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బండారు దత్తాత్రేయ పురస్కారాన్ని శాసనసమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారికి ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డుతో సత్కరించి అభినందించి ప్రసంగించారు. సంస్కృతి, సాహిత్యం, కళలు తెలంగాణ రాష్ట్రానికి మణిహారాలు వంటివి అని అన్నారు. ఇటువంటి కళలు, సాహిత్యం వంటి అభివృద్ధికి తోడ్పడుతున్న వారిని సత్కరించుకోవడమంటే తెలంగాణకే సత్కరించడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, కుసుమ భోగరాజు,ఆనంద్‌రాజు, దైవజ్ఞశర్మ, ప్రముఖ పాత్రికేయులు రఫీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'నవరస గాయని' ఆమని స్వరసారధ్యంలో ప్రముఖ గాయనీ గాయకులు చంద్రతేజ, పి.సుభాష్, రాజన్, కృష్ణప్రసాద్, వి.మూరినత, అరుణ, రమాదేవి, కార్తికేయ తదితరఉలు అద్భుతంగా గానం చేశారు.

# ఆరెకటికలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### -ఆరెకటిక అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.భూంపల్లి అశోక్‌కుమా




సమావేశంలో మాట్లాడుతున్న జి.అశోక్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ఆరెకటికలకు రూ.500కోట్లతో రాష్ట్రంలో వెంటనే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆరెకటిక అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.భూంపల్లి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆరెకటిక అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశంలో అశోక్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ప్రసంగించారు. ఈ వర్గాలకు ప్రభుత్వం వైన్స్ టెండర్లలో 30శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, బీసీ-డి నుంచి బిసి-ఎ హోదా కల్పిస్తూ జీవో జారీ చేయాలని, మటన్ షాపులకు ఉచితంగా విద్యుత్తును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఆరెకటిక మహిళలకు రూ.3లక్షల బ్యాంక్ రుణం 90శాతం సబ్సిడీతో మటన్ క్యాంటీన్‌లు, చొక్కాబోటి క్రిపాయింట్లను వెంటనే ఏర్పాటు చేయాలని, 90శాతం సబ్సిడీతో గొర్ల పంపిణీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేసినా, వినతిపత్రాలు ఇచ్చినా ఆరె కటికలకు న్యాయం జరగడం లేదని, ఏ ఒక్కటి పరిష్కారం నేటికి జరగలేదని, రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘం ప్రధాన కార్యదర్శి కె.నందకిషోర్, ఉపాధ్యక్షుడు ఎం.నాగేశము తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్ల వినతి

**నార్సింగి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ గండిపేట మండల మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు రమేష్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు జూలై నెల పారితోషకాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రూ.18.వేల జీతం ఇవ్వాలని 2023.లో 15.రోజుల పాటు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారని, అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని, వేతనాలు పెంచుతామని మేనిఫెస్టోలలో పెట్టిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. రూ.50.లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, అంత్యక్రియలకు రూ.50.వేలు ఇస్తామని, పదవీ విరమణ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్లు రద్దు చేస్తామని, ప్రమోషన్లు కల్పిస్తామని హామీలిచ్చి ముఖం చాటేశారన్నారు. సర్కారు ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే త్వరలోనే మళ్లీ ఉద్యమిస్తామని మెడిల్ అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు శంకరమ్మ, లతశ్రీదేవి, కవిత, పద్మ, సులోచన, మమత తదితరులు పాల్గొన్నారు.

# రాంకీ యాజమాన్యంతో చర్చలు సఫలం




ధర్నా నిర్వహిసునతన్న జీహెచ్ఎంసి డ్రైవర్లు, హెల్పర్లు

**హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** రాంకీ సంస్థలో పని చేస్తున్న 2500 మంది డ్రైవర్స్ హెల్పర్స్ వేతన ఒప్పందం లో యాజమాన్యం ఆవలంబిస్తున్న నిరక్ష య్ం వైఖరిని నిరసిస్తూ గత రెండు రోజులుగా హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సమ్మె చేస్తూ ఈ రోజు పెద్ద సంఖ్యలో లేబర్ కమీషనర్ కార్యాలయం వద్ద హెచ్ఐఎంఎస్‌డబ్ల్యు సి అండ్ టి ఎంప్లాయిస్‌యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఒక వైపు ధర్నా చేస్తూనే, మరో వైపు జాయింట్ కమీషనర్ అఫ్ లేబర్‌తో యాజమాన్యం ప్రతినిధులు, యూనియన్ ప్రతినిధులు చర్చలు జరిగాయి. యాజమాన్యం వేతనం పెంపుదలకు సానుకూలంగా ముందుకొచ్చింది. డ్రైవర్స్ లలో గ్రేడ్ 1 డ్రైవర్స్ కి ప్రస్తుతం పొందుతున్న వేతనం పై రూ 6500, గ్రేడ్ 2 డ్రైవర్స్ కి ప్రస్తుతం పొందుతున్న వేతనం పై రూ 6300, అన్ స్కిల్డ్ హెల్పర్స్ కి ప్రస్తుతం పొందుతున్న వేతనం పై రూ 5000లు పెంపుదలకు యాజమాన్యం అంగీకరించి సానుకూలంగా ముందుకొచ్చింది. దీనితో కొనసాగుతున్న సమ్మెను విరమించాలని యూనియన్ నిర్ణయించింది. తుది అగ్రిమెంట్ ఆగస్టు 22న జరుగనున్నదని యూనియన్ నేత పాలడుగు భాస్కర్ వివరించారు.

# బండరాళ్లను తొలగించాలని మేనేజర్‌కు వినతి



మంచిరేవుల ఔటర్ సర్వీసు రోడ్డు వద్ద ప్రమాదకరంగా ఉన్న బండరాళ్లు తొలగించాలని నార్సింగి మున్సివల్ మేనేజర్ నాగేంద్రబాబుకు వినతిపత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

**నార్సింగి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** గండిపేట మండల పరిధిలోని మంచిరేవుల ఔటర్ సబ్ రోడ్డు వద్ద ప్రమాదకరంగా ఉన్న భారీ బండరాళ్లను తొలగించాలని కోరుతూ మంగళవారం నార్సింగి మున్సివల్ మేనేజర్ నాగేంద్రబాబుకు సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ గండిపేట నాయకులు మల్లేష్, శంకరయ్యలు మాట్లాడుతూ మంచిరేవుల వద్ద ఉన్న సర్వీసు రోడ్డుపై భారీ వర్షానికి ఓ పెద్ద బండరాయి వచ్చి పడిందని, ఆ సమయంలో వాహనదారులు లేకపోవడంతో పెద్ద ప్రాణ నష్టం తప్పిందన్నారు. నిత్యం వేదలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ సర్వీసు రోడ్డుపై మళ్లీ భారీ బండరాళ్లు పడే ప్రమాదం ఉందని, వెంటనే అధికారగణం స్పందించి ఆ బండరాయిని తొలగించి ప్రజల ప్రాణాలకు ముప్పును తప్పించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బాబురావ్, శ్రీకాంత్, ప్రకాశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

### అనధికారిక సైరన్లను బిగించుకున్న వాహనదారులపై కేసుల నమోదు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** వాహనాలకు ఎమర్జెన్సీ సైరన్లు, వివిధ శబ్దాలతో కూడిన హారన్లను ఏర్పాటు చేసుకొని ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తున్న వాహనదారులపై నగర ట్రాఫిక్ పోలీసులు కొరఢా ఝుళిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో నగరవ్యాప్తంగా ఆగస్టు 4వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో అనధికారికంగా సైరన్‌లను మోగిస్తూ రోడ్లపై దూసుకుపోతున్న 590 మంది వాహనదారులపై మోటార్ వెహికిల్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేశారు. అదే విధంగా తీవ్రమైన శబ్దాలతో కూడిన హారన్‌లు వినియోగిస్తున్న 397 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వాహనదారులు ఎవరైనా వారి వాహనాలకు సైరన్‌లు, భారీ శబ్దం చేసే హారన్‌లు ఉంటే వాటిని స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో పట్టుబడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధ్యత గల పౌరులుగా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై హెల్ప్‌లైన్ నంబర్ 9010203626కు ఫిర్యాదు చేయాలని కోరారు. ట్రాఫిక్ రూల్స్ నిబంధనలు సుప్రీం కోర్టు రూల్స్ ప్రకారం అత్యవసర సేవల్లో ఉండే ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బంది, రోగులను తరలించే సమయంలో అంబులెన్స్‌లకు మాత్రమే అనుమతి ఉంటుందని ఇతరులు సైరన్‌లు వాడటం నిషేధమన్నారు.

## 15 వేల గ్రీన్ విత్తన గణేష్ విగ్రహాల పంపిణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రక ృతిలో లీనమైపోవడం హర్షించదగ్గ విషయమన్నారు. వినాయకుడి నిమజ్జనం తరువాత మొక్క రూపంలో మనముందే స్వామి ప్రక ృతిలో ఉండనున్నారని తెలిపారు. నటి మధుపాలిని మాట్లాడుతూ విఘ్నాలు తొలగిపోవాలని వినాయకుడికి విన్నవిస్తామని, గ్రీన్ విత్తన గణేశ విగ్రహాలతో కాలుష్య విఘ్నాలు తొలగిపోతాయన్నారు. రీసస్టైనబులిటీ ఎండి మసూద్ మాలిక్, భుజా అసోసియేషన్ అధ్యక్షుడు రాజు మదనపల్లి తదితరులు

## ఎట్టకేలకు చలనం

(మొదటి పేజీ తరువాయి)

అధికారుల్లో చలనం వచ్చినట్లు కనిపిస్తోంది. రామాంతాపూర్, పాతబస్తీ బండ్లగూడ, అంబర్‌పేటలో జరిగిన విద్యుత్ ప్రమాదాలపై విద్యుత్ శాఖ అధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు.

**అస్తవ్యస్తంగా కేబుళ్లు ...**

రాష్ట్రంలో విద్యుత్ ప్రమాదాలతో ప్రతి సంవత్సరం సుమారు 600 మందికి పైగా మరణాలు సంభవిస్తుండగా.. ఇందులో మూడో వంతు మరణాలకు మానవ తప్పిదాలే కారణం. టీవీ, ఇంటర్నెట్ కేబుళ్లు అస్తవ్యస్తంగా ఉండటం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయి.నిబంధనల ప్రకారం ఏ ప్రాంతంలోనైనా టీవీ, ఇంటర్నెట్ కేబుళ్లను భూమి నుంచి కనీసం 18 అడుగులకు పైన మాత్రమే ఏర్పాటు చేయాలి. వీటిని ఏదైనా కరెంటులైను లేదా స్తంభాన్ని తాకేలా తీసుకెళితే తప్పనిసరిగా డిస్కం నుంచి అనుమతి తీసుకోవాలి. కరెంటు స్తంభాలను ఆసరా చేసుకుని వీటిని ఏర్పాటు చేస్తే ఏటా కిరాయిని కూడా డిస్కంలకు చెల్లించాలి. అయితే కేబుళ్ల ఏర్పాటులో నిబంధనలను పాటించడం లేదని డిస్కంలు ఇప్పటికే పలుమార్లు ఆపరేటర్లకు నోటీసులిచ్చాయి. ఈ హెచ్చరికలను పట్టించుకోకుండా కొనసాగిస్తున్న కేబుళ్లను తొలగించాలని విద్యుత్ సిబ్బంది క్షేత్రస్థాయిలో చర్యలకు దిగింది. దీంతో స్థానిక నాయకులు, టీవీ, ఇంటర్నెట్ వినియోగదారులు అడ్డుకుంటున్నారు. దీంతో చేసేదేంలేక విద్యుత్ సిబ్బంది చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు.కొన్ని చోట్ల విద్యుత్ సిబ్బందికి మామూళ్లు ఇచ్చి కేబుళ్లను ఇష్టారీతిగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. చిన్న చిన్న రోడ్లపై ఒకవైపు ఇళ్ల నుంచి మరోవైపున ఉన్న నివాసాలకు కేబుళ్లను రోడ్డుకు అడ్డంగా లాగుతున్నారు. ఇవి తక్కువ ఎత్తులో ఉంటే వాహనాలు వెళ్లిన సమయంలో వాటికి తగిలి తెగి విద్యుత్ లైన్లు, స్తంభాలపై పడి వేలాడుతున్నాయి.పలుచోట్ల ఇళ్ల పైనుంచి కేబుళ్లు తక్కువ ఎత్తులో లాగి వదిలేస్తున్నారు. ఇలాంటివి ఎక్కడైనా తెగి కరెంటు లైన్లపై పడినప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో చాలా చోట్ల స్థానికంగా టీవీ ప్రసారాలకు ఆపరేటర్లు ఎక్కడికక్కడ కేబుళ్లు ఏర్పాటు చేశారు. మరి కొన్నిచోట్ల వాటిని వినియోగించకపోయినప్పటికీ అలాగే వదిలేస్తున్నారు. అవీ ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

**యుద్ధ ప్రాతిపదికన తొలగిస్తాం..**

టీవీ, ఇంటర్నెట్ కేబుళ్లు అస్తవ్యస్తంగా ఉండటం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణాలుపోతున్నది వాస్తవమేనని దక్షి ణ డిస్కం సీఎండీ ముషారఫ్ అన్నారు. దీనికోసం ఎన్నిసార్లు చెప్పినా ఆపరేటర్లు సరిచేయడం లేదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కేబుళ్లన్నింటినీ మంగళవారం నుంచి యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని ఆదేశాలు జారీ చేశామని వెల్లడించారు. దీనికి ప్రజలంతా సహకరించాలని కోరారు.

## చెక్‌బౌన్స్‌కేసులో నిందితులకు ఐదేళ్ల జైలు శిక్ష

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** చెక్‌బౌన్స్ కేసులో నిందితులకు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 2 వేల చొప్పున జరిమానా చెల్లించాలని సికింద్రాబాద్ పదవ సెషన్ జడ్జి కె.ప్రసాద్ సోమవారం తీర్పు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే.. నిందితులు బి.శ్రవణ్ కుమార్, బి.తులసి లత, బి.లలిత్‌కుమార్, కె.ఎన్.శర్మ కలిసి భారత ప్రభుత్వం నుండి రూ. 19.53 కోట్లు వచ్చేది ఉందని తప్పుడు పత్రాలు సృష్టించి బాధితుడు ఈస్ట్ మారేడ్‌పల్లికి చెందిన ముఖేష్ శర్మ నుంచి రూ. 66 లక్షలు అప్పుగా తీసుకున్నారు. గడువు తీరినా నిందితులు డబ్బులు చెల్లించకపోవడంతో అనుమానం వచ్చిన బాధితుడు నేరుగా ప్రభుత్వ అధికారులను సంప్రదించాడు. అనంతరం అదంతా అబద్ధమని, మోసపోయానని గ్రహించిన బాధితుడు అక్టోబర్ 2010, లో మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఎస్సై ఆర్.వెంకటేష్ నిందితులపై విచారణ చేపట్టి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. వాయిదాల అనంతరం నిందితులకు సోమవారం శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. ఈ క్రమంలో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసులను సౌత్‌జోన్ డీసీపీ రష్మీపెరుమాళ్ అభినందించారు.

## బాప్టిస్ట్ చర్చి పునఃప్రారంభం

**చార్మినార్ ఆగస్టు19,ప్రభాతవార్త :** చంద్రయనగుట్ట నియోజక వర్గం ఫలక్‌నామా డివిజన్ అంబేద్కర్ నగర్‌లో పునర్నిర్మించినటువంటి బాప్టిస్ట్ చర్చిని రెవరెండ్ డేవిడ్ పి గొల్లపల్లె, చర్చి సభ్యులతో కలిసి పునః ప్రారంభించారు, ఈ సందర్భంగా రెవరెండ్ డేవిడ్ మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రభువు యొక్క ప్రేమను అందరికీ పంచుతూ ప్రభువుకు నమ్మకంగా

## మండపాలకు విద్యుత్ సిబ్బంది ద్వారానే కనెక్షన్ పొందాలి

(మొదటి పేజీ తరువాయి)

వున్న 11 కేవీ నెట్‌వర్క్‌లోని ఓవర్ హెడ్ లైన్ల స్థానంలో ఎబి కేబుల్ ఏర్పాటు చేసే కార్యక్రమం మమ్మురంగా సాగుతున్నదన్నారు. అలాగే విద్యుత్ స్తంభాలపై ప్రమాదకరం గా వేలాడుతున్న కేబుల్స్ తొలగింపుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున మండప నిర్వాహకులు మండపాల వద్ద విద్యుత్ భద్రతా చర్యలు పాటించాలని కోరారు.

**విగ్రహాల తరలింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**

-విగ్రహాల ఎత్తుని బట్టి రూట్ ని నిర్ణయిం చుకోవాలి. ఒక వేళా ఎక్కడైనా సమస్యలు ఉంటే విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలి
-విద్యుత్ లైన్ల నుండి కనీసం రెండు అడుగుల దూరం పాటించాలి.
- క్రేన్‌లు, ట్రక్స్‌లల్లో ఎత్తైన మెటల్ విగ్రహాల తరలింపులో మరింత జాగ్రత్తగా ఉండాలి
- మెటల్ ఫ్రేమ్‌లతో కూడిన డెకరేషన్ లను వీలైనంత మేరకు తగ్గించాలి.

**మండపాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు......**

-మండపాలకు విద్యుత్ సరఫరా కనెక్షన్ కోసం సామాన్యులు స్తంభాలు ఎక్కకూడదు.. విద్యుత్ సిబ్బంది ద్వారనే కనెక్షన్ పొందాలి
-ఐఎస్ఐ మార్క్ కలిగిన ప్రామాణిక విద్యుత్ వైర్లను మాత్రమే వాడాలి. ఎలాంటి జాయింట్ వైర్లు వాడరాదు. తగినంత కెపాసిటీ కలిగిన ఎంసిబిని తప్పనిసరిగా వాడాలి.
- మండపాల్లో విద్యుత్ సంబంధిత పనులు చేసేటప్పుడు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. విద్యుత్ వైర్లు/ పోల్స్ ఇతర ప్రమాదకర విద్యుత్ పరికరాల నుండి పిల్లల్ని దూరంగా ఉంచండి.
-ఒక వేళ ఎవరికైనా విద్యుత్ షాక్ తగిలితే వారికి వెంటనే వైద్య సహాయం అందించి, ఆ ప్రమాదం గురించి దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి తెలియజేయజేయాలి
-విద్యుత్ వైరింగ్‌లో ఎక్కడైనా లీకేజ్ ఉంటే, వర్షాలు కురిసినప్పుడు తేమ వలన షాక్ కలిగే అవకాశం ఉంది కనుక మండప నిర్వాహకులు ప్రతి రోజు తప్పనిసరిగా వైరింగ్ ను క్షుణ్ణంగా పరిశీలించాలి. విద్యుత్ లైన్స్ ఎక్కడైనా తెగి పడ్డా, ఇతర అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే 1912 కు గాని సమీప ఫ్యుజ్ ఆఫ్ కాల్ కు కాల్ చేసి విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని సిఎండీ పేర్కొన్నారు.

## నిరంతరం ఉద్యమిస్తాం

**సైఫాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తూనే, ప్రజల పక్షాని ఉంటామని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కె.బి.శ్రీధర్ చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధాలను అభ్యుదయ భావాలు కలిగిన పార్టీలతో కలిసి ఎప్పటికప్పుడు ఎండగడ తామన్నారు.
మంగళవారం ప్రజా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా సిద్దంరెడ్డి శివశంకర్‌డ్డిని నియమించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ ఛైర్మన్ వి.జి.ఆర్.నారగోని మాట్లాడారు.


**GENERAL BODY MEETING NOTICE**

To all the members of Citizens of Telangana Mutually Aided Co-operative Thrift & Credit Society Ltd. that the 3rd Annual General Body meeting of the society will be held on 21.09.2025, Sunday at 11.00 AM at Registered Society Office H.No. 9-76/3/1, SV Nagar, Road No.1, Keesara Mandal, Nagaram, Medchal-Malkajgiri, Telangana-500 068. **AGENDA :** 1. To receive, consider and adopt the audited Balance Sheet as on 31st March 2025, Profit and Loss Account for the ended on that date and Reports of Directors and Auditors there on. 2. To consider and approve appropriation of the profit for the financial year 2024-2025. 3. To appoint Auditors for the financial year 2025-2026 and fix remuneration. 4. To elect Directors in the place of two Directors retiring by rotation on 30-09-2025 and one director demised (Election notice by Election by Election Officer is displayed in the notice Board). 5. To consider any other subject with the permission of the chair.

Sd/-, Secretary/CEO    Sd/-, Chairman **Syed Masood**

తెలంగాణ ప్రభుత్వం
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
నిట్ నం.29. పని పేరు : GHMC సర్కిల్-11, రాజేంద్రనగర్‌లో BT ప్యాచ్‌లు వేయుట పని నం.01 కొరకు. అంచనా మొత్తం/ECV: రూ.21.80 లక్షలు. డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది, సమయం, తేది: 19.08.2025 మ.2.30గం. వద్ద. బిడ్ స్వీకరణకు చివరి తేది, సమయం : తేది: 28.08.2025 మ.2.45గం. EE/SE పేరు, చిరునామా: EE, రాజేంద్రనగర్ డివిజన్ నం.11, GHMC. సెల్ నం: 9989930608. ఇ-మెయిల్ id-eec11.ghmc2@gmail.com
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-XI, (RJNR) GHMC.
DIPR.NO. 6694-PP/CL/ADVT/1/2025-26 తేది: 19.08.2025

తెలంగాణ ప్రభుత్వం
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన
నిట్ నం : GHMC/KC/E/1/11/2025-26 తేది: 18.08.2025
క్ర.నం.1. నిట్ నం: ఫైన షార్ట్ నోటిస్, పనిపేరు: 9నం.లు, GHMC, కాప్రా సర్కిల్-1లో గణేశ్ పండుగ పనులు. మొత్తం లక్షలలో: రూ. 83.60 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేది & సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 19.08.2025 మ.3.00గం. బిడ్ దాఖలు ముగింపు తేది: 22.08.2025 ఉ.11.00గం. బిడ్స్ స్వీకరణకు చివరి తేది & సమయం: 22.08.2025 ఉ.11.00గం. ప్రైస్ బిడ్ తెరచు తేది: 22.08.2025 ఉ.11.01గం. మొత్తం సొమ్ము: రూ.83.60 లక్షలు. అధికారి పేరు, చిరునామా సెల్ నం. EE, కాప్రా సర్కిల్-1, GHMC, ECIL, హైదరాబాద్. 9989930401. తదుపరి వివరాలు https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. మరియు సవివరాలతో కొటేషన్‌లు GHMC, వెబ్‌సైట్ https://ghmc.gov.in నుండి పొందవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కాప్రా సర్కిల్-1, GHMC.
DIPR.NO. 6665-PP/CL/ADVT/1/2025-26 తేది: 19.08.2025

**IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE M.M. DISTRICT, AT KUSHAIGUDA**
**O.S. No. 620 OF 2025**
**BETWEEN:**
Smt. DON FEROZE& OTHERS ...PLAINTIFFS
AND
1. THE TAHSILDAR, Malkajgiri Mandal Medchal-Malkajgiri District
2. ALL CONCERNED DEFENDANTS
PUBLIC NOTICE
To
ALL CONCERNED
Please take notice that the above mentioned plaintiffs have filed the above suit to declare them as Legal Heirs of deceased Smt. ANANTHA LAKSHMI NIPPANI against The Tahsildar, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District, and All Concerned. The above matter is posted on 10-09-2025 for calling objection from concern person/s and their written statements if any, hence the concern person/s if any are hereby required to appear before the Hon'ble court on 10-09-2025 at 10.30 A.M. either in person or through an Advocate, duly instructed by you concern failing which the matter will be decided exparte.
By order of the court
Sd/- B. RATHNAKAR RAO
ADVOCATE
24-22, SIVAPURI, MALKAJGIRI
HYDERABAD-500 047
Ph. No. 9247483014

**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT: HYDERABAD**
**O.S. No. 3230 OF 2025**
Between:
Sri. P. Subrahmanyeswara Rao S/o. Late P B K Shastry, ...Plaintiff
AND
1. The Tahsildar, Amberpet Mandal, Hyderabad District, Telangana - 500013
2. All Concerned. ...Defendants
Take notice that the above-namedplaintiff Sri. P. Subrahmanyeswara Raohas filed the above Suit for Declaration of Legal heir of Late Smt. P. Savithri W/o. P. Subrahmanyeswara Raowho died intestate on 22-03-2025. The above suit is posted for the appearance of defendants on 10-09-2025. The defendants or any persons having any objections regarding the claim of the plaintiff,then they should appear before the Hon'ble Court on 10-09-2025at 10.30 A.M either in person or through Advocate failing which the matter will be decided in accordance with law.
(BY ORDER OF THE HON'BLE COURT)
M/s. P.S. Nagesh (TS/2553/1993),
M.Venkatesh Yadav and M. Rajitha,
Advocates
Office at Flat No. G1, Door No. 3-5-385, Omsree RK Enclave,Vittalwadi, Narayanguda, Hyderabad-500029,TG
Counsel for Plaintiff

**IN THE COURT OF THE HON'BLE VII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS:: AT HYDERABAD**
**O.S.No. 782 OF 2025**
Between:-
Smt. Deverapalli Komali & others ...Plaintiffs
AND
1. The Tahasildar, Moosarambagh, Hyderabad & another
2. The Tahasildar, Santanuthal apadu Mandal, Ongole District, A.P
To
All Concerned ...Defendants
NOTICE
Please take notice that the plaintiffs herein have filed the above suit for declaration to declare them as the legal heirs of late Deverapalli Venkata Krishna Reddy which is posted on 09-09-2025 by the of Hon'ble court to receive the objections of persons opposing. If any person or persons have any objections, claim or concern of whatsoever against such relief, they may put forth their objections before the Hon'ble court on 09-09-2025 at 10.30 AM either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law. SCHEDULE OF PROPERTY-A: All that part and parcel of the Flat No.301 in Third-Floor of "VAISHNAVI NEST" Residential Complex, with a plinth-area of 1453 Sft. including Common-areas and one Car Parking area, together with undivided share of land admeasuring 80.8 Sq. Yards out of total land admeasuring 666.66 Sq. Yards in the Premises bearing Municipal No.16-11-741/16 and 16-11-741/16/1, on Plot No.16, situated at Gaddiannaram Colony No.5, Moosarambagh, in Ward No.16, Block No.11, G.H.M.C., Hyderabad and bounded by:- Boundaries for entire land:- North : Plot No.17, South : Plot No.15, East : Plot No.26, West : 40' wide Road. Boundaries for Flat No.301:- North : Plot No.17, South : Plot No.15, East : Plot No.26, West : 40' wide Road. Hence, this NOTICE.
(BY ORDER OF THE COURT)
Sd/- S. NAGESH KUMAR
Advocate
H.No: 16-11-741/D/78, SBH Colony, Moosarambagh, Hyderabad-36
Cell:9848933669.

(BY ORDER OF THE HON'BLE III ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURTS AT HYDERABAD)
**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURTS AT HYDERABAD**
**O. S. No. 80OF 2025**
Between:
1.SHRI. SRISAILA SRI RAJAMOULI, S/o. Vijayendra Prasad, Aged about 52 years, Occ: Film Director, R/o. JMR White Lotus, 8-1-293/A/1, Flat No. 301, Block C, Shaikpet, Golconda, Hyderabad - 500 008.
2. SMT. VALLURIPALLI RAMA VATHSALA, W/o. Shri S.S. Rajamouli, Aged about 57 years, Occ: Business, R/o. JMR White Lotus, 8-1-293/A/1, Flat No. 301, Block C, Shaikpet, Golconda, Hyderabad - 500 008
... PLAINTIFFS
AND
UPPALAPATI SRINIVAS, S/o.U Subba Rao, Aged about 55 years, Occ: Unknown to Plaintiff, R/o. Plot No. 197, Prasasan Nagar, Road No. 72, Jubilee Hills Hyderabad - 500 033. Mobile No.: +91-7981057335
... DEFENDANT
NOTICE
To,
Mr. Uppalapati Srinivas, You are hereby informed that Shri Srisaila Sri Rajamouli, S/o. Vijayendra Prasad and Smt. Valluripallu Rama Vathsala, W/o. Shri Srisaila Sri Rajamouli(hereinafter referred to as 'Our Clients') have preferred a Suit seeking an orderdeclaring your actions in making vexatious and defamatory statements against Our Clients and disseminated on social media, internet, websites, print and electronic media or through any other medium as scandalous, libelous and constituting acts of defamation and for an order granting perpetual injunction restraining you, your agents, servants or any other person on your behalf from making and/or publishing any defamatory/ libelous/ scandalous statements, posts, updates, videos, audios, articles, comments, etc. against Our Clients.
You are hereby called upon to appear before the Hon'ble III Additional Chief Judge, City Civil Courts at Hyderabad on 12.09.2025 either in person or through a Counsel. If you fail to appear before the Hon'ble Court, then the matter will be decided accordingly.
RUSHEEK REDDY K V
Advocate
3rd floor, JK Enclave, Rao and Raju Colony, Road No. 2, Banjara Hills, Hyderabad - 500 034
+91 98855 42236

## పేదలకు అండగా సిఎం సహాయనిధి

### : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్‌ఓసిలను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు

**మలక్ పేట,ఆగస్టు 19 , ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి సహాయనిది పేద ప్రజలకు ఎంతో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మలక్ పేట లోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్‌ఓసి లను పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పలువురు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందించడానికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

### : తులసి సురేష్ కుమార్



పారిశుద్ధ్య కార్మికులకు చీరాలు పంపిణీ చేస్తున్న తులసి సురేష్ కుమార్, కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, చౌకి రవికుమార్ తదితరులు

**మలక్ పేట ,ఆగస్టు 19, ప్రభాతవార్త:** పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపడుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని శ్రీ పోచమ్మ దేవాలయం మాజీ చైర్మన్ తులసి సురేష్ కుమార్, దేవాలయం ప్రతినిధి కొమరెల్లి రాజశేఖర్ రెడ్డి మలక్ పేట ఉత్సవాల కమిటీ చైర్మన్ చౌకి రవికుమార్ లు పేర్కొన్నారు. మలక్ పేటలోని శ్రీ పోచమ్మ దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు మహిళా పారిశుద్ధ్య కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెత్త,చెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం శ్రమిస్తూ చెత్తాచెదారాలను తొలగిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సత్తయ్యకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**నేరెడ్ మెట్, ఆగస్టు 19,ప్రభాతవార్త :**
వినాయక్‌నగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిట్టల శ్రీనివాస్ తండ్రి పిట్టల సత్తయ్య మృతదేహానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, గుండా నిరంజన్, పిట్టల నాగరాజు, మహ్మద్ యూసుఫ్, సయ్యద్ మబ్బు, ఎస్.ఆర్. ప్రసాద్, వైనాల ప్రవీణ్, సంతోష్ రాందాస్, బాల్‌రాజ్ యాదవ్, అగమయ్య, యాదగిరి, ఆశా, ప్రభా, అర్వరాజు,యాది, ఇస్తారీ పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

**హయత్ నగర్, ఆగస్టు19 ప్రభాతవార్త :**
విద్యార్థులు స్మార్ట్ ఇన్వెస్ట్మెంట్ పై అత్యాశకు పోరాదని, గేమింగ్, ఫ్రాడ్ ఇన్వెస్ట్మెంట్ మొబైల్ యాప్ లకు విద్యార్థులు దూరంగా ఉండాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు సూచించారు. హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సెబి సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేసిన స్మార్ట్ ఇన్వెస్టర్ అవేర్నెస్ కార్యక్రమాన్ని కళాశాల ఎకనామిక్స్ మరియు కామర్స్ విభాగాల ప్రతినిధులు సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ముచ్చ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఫైనాన్షియల్ లిటరసీ, ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక ప్రణాళిక గురించి వివరించారు. క్రమశిక్షణ గల ఆర్థిక జీవనానికి కావలసిన మెలకువలతో పాటు వివిధ పొదుపు, పెట్టుబడి సాధనాల గురించి, ఈక్విటీ పెట్టుబడులు, జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి ఇందిరా, ఆర్థికశాస్త్ర విభాగాధిపతి, డాక్టర్ పి.రమాదేవి, వాణిజ్య విభాగాధిపతి, అకాడమిక్ కోఆర్డి నేటర్ డాక్టర్. బి.నరసింహ, డాక్టర్ శారదాదేవి, షేక్ మహబూబ్, ఎన్.బాల పాల్గొన్నారు.

## చైతన్యనగర్‌లో సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్



కార్పొరేటర్ లచ్చిరెడ్డితో చైతన్య నగర్ నూతనకమిటి ప్రతినిధులు.

**వనస్థలిపుర ఆగస్టు19,ప్రభాతవార్త :**
బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీ నూతన కమిటీ ఏర్పరచుకున్న సందర్భంగా మంగళవారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్‌ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ని వారి కార్యాలయంలో కలిసి కాలనీ సమస్యల పరిష్కారం మరియు అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ని కోరారు. స్పందించిన కార్పొరేటర్ గారు త్వరలోనే ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సంజీవరెడ్డి, మాజీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, జలంధర్ రెడ్డి, పోచమ్మ ఆలయ చైర్మన్ శివకుమార్, సాయిబాబా ఆలయం చైర్మన్ రామ్ రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి యాదయ్య, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి ప్రతాపరెడ్డి ,వినోద్ ,సుధాకర్, గుప్తా ఓం, రెడ్డి ప్రశాంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి, చంద్రసేనారెడ్డి, కృష్ణారెడ్డి, సత్యం, శివరాజ్, కార్యనిర్వాహక కార్యదర్శి షణ్ముఖ, శివ యాదవ్, రవీందర్ రెడ్డి, అశోక్ కుమార్ ,సత్యనారాయణ, సంస్కృతిక కార్యదర్శులు భూపాల్ రెడ్డి, వంశీధర్ రెడ్డి ,ఎం.డి గౌస్,మహేందర్ కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకటేష్ యాదవ్, యాదయ్య, ఫాతిమారెడ్డి ,వెంకటయ్య, సత్యనారాయణ ,యాదగిరి, గౌరవ సలహాదారులు జనార్దన్ రెడ్డి, మోహన్ రెడ్డి బాలకృష్ణ, లీగల్ సలహాదారులు కిరణ్ కుమార్ రెడ్డి మరియు తదితరులు ఉన్నారు.

# పనులు చేపట్టకుండానే బిల్లులు జేబుల్లోకి..

-ఐఎస్ సదన్ డివిజన్‌లో ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న అవినీతి లీలలు
-కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కయి ప్రజా ధనం లూటీ



కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌కు ఫిర్యాదు చేస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:**
సంతోష్‌నగర్ సర్కిల్ ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలో పనులు చేయకుండానే అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కయి బిల్లులు తీసుకున్న సంఘటనలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి సమాచార హక్కు చట్టం కింద తీసుకున్న వివరాలతో అధికారుల అవినీతి లీలలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. డిఎస్‌నగర్‌లో రూ.18.60లక్షలతో కమ్యూనిటిహాల్ నిర్మాణం, అంగన్‌వాడి సెంటర్ పక్కన రూ.10.50లక్షలతో కమ్యూనిటి హాల్ నిర్మాణం, ఎస్‌బిహెచ్ నగర్ నుండి సుబ్రమణ్యం కాలనీ వరకు రూ.22లక్షలతో బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని అధికారులు తమ రికార్డుల్లో పేర్కొంటున్నారని, అయితే వీటిలో ఏ ఒక్క పని కూడా చేపట్టలేదని, దీనిపై సమగ్ర విచారణ కోసం స్వతంత్ర కమిటీ వేయాలని కోరుతూ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి మంగళవారం జిహెచ్‌ఎంసి కమీషనర్ ఆర్.వి.కర్ణన్‌కు వినతిపత్రం చేశారు. పనులు చేపట్టకుండానే నిధులు విడుదల చేసిన ఇంజనీర్లు, క్వాలిటీ కంట్రోల్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో చేర్చి, వారి కాంట్రాక్టులను అన్నింటిని రద్దు చేయాలని, జిహెచ్‌ఎంసి పరిధిలో ఇలాంటి అక్రమాలు జరిగిన అన్ని నామినేషన్ పనులు రద్దు చేయాలని, దుర్వినియోగం చేసిన నిధులను తిరిగి వసూలు చేసి, బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని కమీషనర్‌ను కార్పొరేటర్ శ్వేత కోరారు.

## జాతీయ స్థాయి క్రీడలలో రాణించాలి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



స్కేటింగ్ రింగ్ విజేతలతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

**వనస్థలిపురం.ఆగస్టు.19.ప్రభాతవార్త.**
ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని వనస్థలిపురం స్కేటింగ్ రింగ్ లో మొదటి తెలంగాణ రోలర్ స్కేటింగ్ ఇన్‌లైన్ హాకీ ఇండిపెండెన్స్ కప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ అత్యుత్సాహంగా జరిగింది.ముగింపు రోజు గౌరవ అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు హాజరై,ఆటగాళ్లను ప్రోత్సహించి,విజేతలకు మెడల్స్‌ను అందజేశారు.ఆయన మాటల్లో ఆటగాళ్లలో ఉన్న ప్రతిభను ప్రశంసిస్తూ,భవిష్యత్తులో మరిన్ని జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో మెరుగైన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.వనస్థలిపురం స్కేటింగ్ రింగ్ ను ఇండోర్ రింగుగా మార్చడానికి తన వంతు కృషి చేస్తానని,అన్ని సదుపాయాలు కల్పిస్తానని,దానితో పాటు పిల్లలకు యువతకు ఉపయోగపడేలా నూతన గ్రౌండ్స్ అభివృద్ధి చేస్తానని తెలిపారు.అలాగే, ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ ఛైర్మెన్ టంగుటూరి నాగరాజు గారిని,జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఈవెంట్‌కు సహకరించిన స్పాన్సర్ జక్కిడి రఘువీర్ రెడ్డి గారిని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి,తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ,రంగారెడ్డి జిల్లా ఒలింపిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మనోహర్,గడ్డిఅన్నారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ టంగుటూరి నాగరాజు,ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ యువనాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి, ఈవెంట్ అఫీషియల్స్ శ్రీను గారు,అజయ్ గారు,అబూద్ ఖురేషి గారు సత్యం,అభిలాష్, నాగరాజు, రాజు, ముస్తఫా,అహ్మద్,ప్రవీణ్,అహ్మద్ భారీ సంఖ్యలో ప్రేక్షకులు, అభిమానులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి



విద్యుత్ అధికారులతో పర్యటిస్తున్న చిలుక ఉపేందర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:**
వినాయక చవితి, దేవి నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన విద్యుత్తు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి కోరారు. రానున్న వినాయక చవితి, దేవి నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని ఆర్కే పురం డివిజన్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన విద్యుత్తు ఎస్‌ఈ లక్ష్మీ నారాయణ, ఏడి హనుమంత్, ఏఈ మధుసూధన్‌లతో కలిసి మంగళవారం చిలుక ఉపేందర్‌రెడ్డి పలు కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలపై అనుమతి లేకుండా కుప్పలు తెప్పలుగా ఏర్పాటు చేసిన కేబుల్, ఇంటర్నెట్ వైర్లను తొలగించాలని అధికారులకు సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా విద్యుత్ అనుమతులు తీసుకొని, ఆ సమాచారాన్ని విద్యుత్ అధికారులకు తెలియజేస్తే ఎలాంటి సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు మండప నిర్వహకులకు తెలియజేస్తారన్నారని, గణేష్ మండపాల కోసం ప్రతిఒక్కరు పోలీస్‌శాఖ అనుమతి, విద్యుత్‌శాఖ అనుమతులు కూడా తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. రామంతపూర్‌లో శ్రీ కృష్ణాష్టమి ఊరేగింపులో జరిగిన దుర్ఘటన అత్యంత విషాదకరమని, ప్రమాదాలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే విద్యుత్ అధికారులకు సమాచారాన్ని అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీఖిల్లామైసమ్మ దేవాలయం డైరెక్టర్ పగడాల శ్రీశైలం, పెద్దవూర సైదులు, శ్రీధర్, పేరిక అశోక్, విప్లవ్‌రెడ్డి, బొడ్డుపల్లి నగేష్, ప్రశాంత్ యాదవ్, ఆకాష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రోహింగ్యాలకు షెల్టర్‌గా మారిన అక్రమ మదర్సాపై చర్యలు తీసుకోవాలి

### అందెల శ్రీరాములు యాదవ్ డిమాండ్



సుల్తాన్‌పూర్‌లో ఆందోళన నిర్వహిస్తున్న మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్: చిత్రంలో చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సూల ప్రభాకర్ తదితరులు ఉన్నారు

**సరూర్‌నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామ పరిధిలోనున్న అక్రమ మదర్సా రోహింగ్యాలకు షెల్టర్‌గా మారిందని నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్ ఆరోపించారు. స్థానికంగా ఎలాంటి సంబంధం లేని వారు అక్రమంగా నివసిస్తున్న మదర్సాను బంద్ చేయాలనీ దాని నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమ మదర్సాపై చర్యలు తీసుకోవాలని ఇటీవల బాలాపూర్ ఎమ్మార్వో, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌తో పాటు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు బిజెపి తరపున వినతి పత్రాలు ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో సుల్తాన్‌పూర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్‌తో పాటు బిజెపి శ్రేణులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. ధర్నా సందర్భంగా యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికే బాలాపూర్ పరిసరాల్లో నివసిస్తున్న రోహింగ్యాల వల్ల సమీప ప్రాంతాల్లో ఇబ్బందులు ఎదురవుతుంటే ఏకంగా సుల్తాన్‌పూర్‌లోని మదర్సా వారికి మరో షెల్టర్‌గా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమంగా నడుస్తున్న మదర్సా వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే మదర్సాను మూయించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**మహేశ్వరం ఎసిపి హామీతో ధర్నా విరమణ**

అయితే సుల్తాన్‌పూర్‌లో బిజెపి నేతలు ధర్నా చేస్తున్న నేపథ్యంలో స్పందించిన స్థానిక బాలాపూర్ ఇన్స్‌పెక్టర్ సుధాకర్, పలువురు ఎస్‌ఐలు, పోలీసు బలగాలు అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మహేశ్వరం ఎసిపి జానకీరాంరెడ్డి సైతం అక్కడికి వచ్చి అందెల శ్రీరాములు యాదవ్‌కు నచ్చజెప్పి మదర్సా విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి చర్యలు తీసుకుంటామని హామీ నివ్వడంతో ధర్నా విరమించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సూల ప్రభాకర్, కార్పొరేషన్ సెక్టార్ 1 బిజెపి అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, నాయకులు కుంటి భాస్కర్‌లతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

# తొర్రూర్‌లో ఘనంగా బోనాల ఉత్సవం



అమ్మవారికి భోనాలను సమర్పిస్తున్న మహిళలు.

**హయత్ నగర్, ఆగస్టు19 ప్రభాతవార్త:**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్ గ్రామంలో మంగళవారం రేణుకా ఎల్లమ్మ భోనాల ఉత్సహం ఘనంగా జరిగింది. గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి భోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా డప్పు చెప్పుళ్ల నడుమ పోతరాజుల విన్యాసలు అందరిని ఆకట్టుకున్నాయి. రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ చైర్మన్, రేణుకా ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ఆయన సోదరుడు యాదిరెడ్డిలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



పోతారాజుల విన్యాసాలు

## సఫిలగూడ చెరువు వద్ద వినాయక చవితి ఏర్పాట్లు ప్రారంభం



**నేరెడ్ మెట్, ఆగస్టు 19 : ప్రభాతవార్త**
సఫిలగూడ చెరువు వద్ద వినాయక చవితి నిమజ్జన ఏర్పాట్లు మంగళవారం ప్రారంభమయ్యాయి అని కార్పొరేటర్ శ్రవణ్ పేర్కొన్నారు. నిన్నటివరకు పనులు ప్రారంభం కానందుకు తీవ్రంగా నిరసన వ్యక్తం చేసిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ పోరాటం ఫలితంగా అధికారులు అఘూమేఘాలపై పనులు చేపట్టినట్లు తెలిసింది. మంగళవారం చెరువు వద్ద ఏర్పాటు చేసిన పనులను స్వయంగా పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్ అధికారులకు పలు సూచనలు చేశారు.నూతన బోర్లను పైప్‌లైన్ ద్వారా అందుబాటులోకి తేవాలని, చెరువులోని గుర్రపు డెక్కను వేగంగా తొలగించాలని, బేబీ పాండ్‌లో నిల్వ నీటిని మోటార్ ద్వారా పూర్తిగా తొలగించాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా గోడ ఎత్తు పెంపు, సుందరీకరణ పనులు, టాయిలెట్ల నిర్మాణం వంటి పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. గుర్రపు డెక్క తొలగింపుకు రాంకీ వాహనాలను అదనంగా పంపాలని జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు ఫోన్‌లో విజ్ఞప్తి చేశారు.సఫిలగూడ గేట్ వద్ద ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని టిజిఎస్‌పిసిడిఎల్ ఏడీఈ చంద్రశేఖర్‌ను కూడా శ్రవణ్ సూచించారు.డి.ఈ మహేష్ సస్పెండ్ కావాలి సఫిలగూడ చెరువుకు నోడల్ ఆఫీసర్‌గా ఉన్న డి.ఈ మహేష్ ఎప్పటికప్పుడు ఫీల్డ్ వర్క్ పేరుతో పనులు వాయిదా వేస్తున్నారని, ఏ ఒక్క పనిలోనూ నాణ్యత పరిశీలన చేయలేక పోయారని కార్పొరేటర్ శ్రవణ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. గుర్రపు డెక్క తొలగింపులో విఫలమైన మహేష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, ఏఈ నవీన్, రమేష్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యత అవార్డు అందుకున్న డా.జగన్



**మల్కాజిగిరి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరి హిందీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. జగన్ ప్రతిష్టాత్మక జాతీయ ఐక్యత అవార్డు - 2025ను అందుకున్నారు. విద్యా, పర్యావరణ రంగాలలో చేస్తున్న విశిష్ట సేవలకు గాను ఈ అవార్డు లభించింది.తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా. బండ ప్రకాష్ ప్రధాన అతిథిగా హాజరై డా. జగన్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు.ఈ విజయంపై కళాశాల ప్రిన్సిపల్ డా. బండి రాజు, వైస్ ప్రిన్సిపల్ అడవిరాజు, అధ్యాపక సిబ్బంది డా. జగన్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## రేమాండ్ ఆబ్లిక్స్‌లో చెత్తాచెదారాన్ని తొలగించాలి : కార్పొరేటర్



అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:**
సైదాబాద్ డివిజన్‌లోని రేమాండ్ ఆబ్లిక్స్‌లో చెత్తా చెదారాన్ని తొలగించేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి ఆర్కియాలజి, జిహెచ్‌ఎంసి అధికారులను కోరారు. అధికారులతో కలసి రేమాండ్ ఆబ్లిక్స్‌ను సందర్శించిన అనంతరం కార్పొరేటర్ అరుణ మాట్లాడుతూ రేమాండ్ ఆబ్లిక్స్ లో చెట్లు విపరీతంగా పెరిగిపోవడం వల్ల పరిసర బస్తీలలోకి విష సర్పాలు వస్తున్నాయని, చెట్ల పొదలను, చెత్తా చెదారాన్ని తొలగించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్‌ఓ డాక్టర్ రుద్ర శ్రీనివాస్, హార్టికల్చర్ మేనేజర్లు కిరణ్ కుమార్, రాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్, రాంకీ సంస్థ ప్రతినిధి దినేష్, బిజెపి నాయకులు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి సహకరిస్తాం : ఎమ్మెల్సీ



దయానంద్‌గుప్తాను సన్మానిస్తున్న కాలనీవాసులు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** కాలనీ అభివృద్ధి, సంక్షేమానికి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్ న్యూ దిల్‌సుక్‌నగర్ సంక్షేమ సంఘం భవనం వద్ద ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా ఇచ్చిన నిధులతో ఏర్పాటుచేసిన బోరింగును ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కాలనీ సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొగ్గరపు శరత్‌చంద్ర, బండ సురేందర్‌రెడ్డి, కే.శశిధర్‌రెడ్డి, రవికేశవనాయుడు, తిరుమల్‌రెడ్డి, రాజేశ్వరరావు, నాగపద్మిని, రవీంద్రబాబు, సుష్మిత, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**హయత్ నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:**
ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.... పెద్ద అంబర్ పేట్ కు చెందిన నిమ్మ సుమన్ రెడ్డి (30) తన తల్లితో పాటు నివాసం ఉంటున్నాడు. సోమవారం రాత్రి 8 గంటల సమయంలో అతని తల్లి ఇంట్లో లేనపుడు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పక్కింటి వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అతనికి పెళ్లి కాలేదు. ఆత్మహత్య కు కారణాలు తెలియరాలేదు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ భీమ్‌రాజ్‌కు పితృ వియోగం



భీమ్‌రాజ్ తండ్రి భౌతికయానికి నివాళులర్పించి పరామర్శించిన బొక్క నర్సింహారెడ్డి, కొలన్ శంకర్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 33వ డివిజన్ మాజీ కార్పొరేటర్, బిజెపి సీనియర్ నాయకుడు ఎ.భీమ్‌రాజ్‌కు పితృ వియోగం కలిగింది. ఆయన తండ్రి అశోక్ తీవ్ర అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందారు. ఈ మేరకు సమాచారం అందుకున్న పలువురు బిజెపి నాయకులు భీమ్‌రాజ్ నివాసానికి తరలివచ్చి ఆయన తండ్రి భౌతిక కాయానికి నివాళులర్పించారు. రంగారెడ్డి జిల్లా రూరల్ బిజెపి మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు కోడూరు సోమేశ్వర్, మాజీ కార్పొరేటర్లు కీసర గోవర్ధన్‌రెడ్డి, పెండ్యాల నర్సింహ, కీసర హరినాథ్‌రెడ్డి, నాయకులు చిల్లంపల్లి రాజశేఖర్, బొజ్జ పరమేష్‌లతో పాటు పలువురు భీమ్‌రాజ్‌ను పరామర్శించారు.

## జిల్లెలగూడ శ్రీవారి ఆలయంలో ఘనంగా పవిత్రోత్సవాలు



పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్న ప్రధాన పూజారి డింగరి రామాచారి

**సరూర్‌నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ఉత్తర ద్వారం గల అరుదైన దేవాలయంగా ప్రసిద్ధి చెందిన బాలాపూర్ మండలంలోని జిల్లెలగూడలోనున్న పురాతన శ్రీ మత్స్యావతార వెంకటేశ్వర స్వామి ఆలయంలో సప్తమ పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ ఇఓ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో తలపెట్టిన ఈ ఉత్సవాల్లో భాగంగా తొలి రోజు సోమవారం సాయంత్రం విష్ణు సహస్ర స్తోత్ర పారాయణం, విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, అంకురాహోణ, రుత్విగరణము, శాత్తుముల్లై తదితర పూజాదికాలను నిర్వహించారు. మంగళవారం రుక్మిణీ సమేత శ్రీవేణుగోపాల స్వామి నవకలశ అభిషేకం, ఆంజనేయ స్వామి నవకలశ అభిషేకం, యాగశాలలో శాంతి పూజలు, ద్వార తోరణ ధ్వజ కుంభారాధన, మూర్తి కుంభారాధన, అగ్ని ప్రతిష్ట, విష్ణు సహస్ర పారాయణాలు నిర్వమించారు. ఆలయ ప్రధాన పూజారి డింగరి రామాచారి, పూజారి రాఘువాచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. అయితే ఈ పవిత్రోత్సవాలు బుధవారంతో ముగుస్తాయి.

## మాణికేశ్వరీనగర్ బస్తీని జలమండలి అధికారులు విస్మరించారు : ఆలకుంట హరి



మాణికేశ్వరీనగర్ బస్తీలో సమస్యలు తెలుసుకుంటున్న ఆలకుంట హరి

**తార్నాక, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మాణికేశ్వరీనగర్ బస్తీని జలమండలి అధికారులు పూర్తిగా విస్మరిస్తున్నారని బీఆర్ఎస్ గ్రేటర్ యువజన విభాగం అధ్యక్షులు ఆలకుంట హరి ఆరోపించరు. మంగళవారం తార్నాక డివిజన్లోని మాణికేశ్వరి నగర్‌లో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు ఆదేశాల మేరకు జలమండలి తార్నాక మేనేజర్ వినయ్,టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు ఆలకుంట హరి,మాణికేశ్వరి నగర్ వెల్ఫేర్ అధ్యక్షులు సత్యనారాయణ మనికేశ్వరి నగర్ లో పర్యటించారు. దాదాపు 30 సంవత్సరాల కిందట వేసిన డ్రైనేజీను మార్చి కొత్త లైను వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లినట్లు హరి పేర్కొన్నారు. దీంతో ఫోన్ ద్వార సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధించిన అధికారులకు కొత్త డ్రైనేజ్ లైన్లను మంజూరు చేయాల్సిందిగా ప్రతిపాధనలు సిద్ధం చేయాలని సూచించారని ఆలకుంట హరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఒర్సు కృష్ణ,బాలకృష్ణ గౌడ్,వరికుప్పల పరమేష్,వేముల కృష్ణ,బోదాసు లక్ష్మణ్, మొదలగునవారు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం సాధించాలి

### టెలిఫోన్ కాలనీ జై గౌడ్స్ అసోసియేషన్

**బోడుప్పల్ , ఆగస్టు 19 ప్రభాతవార్త ;** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో టెలిఫోన్ కాలనీ జై గౌడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహుజన చక్రవర్తి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ కాలనీ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ గానగోని రమేష్ గౌడ్ ,పబ్బు ఈశ్వర్ గౌడ్ ,ఆర్మీ రామచందర్ గౌడ్ , బండారి రమేష్ గౌడ్ , గాజుల శ్రీనివాస్ గౌడ్ ,సంపత్ గౌడ్ , మూర్తి గౌడ్ , సురేష్ గౌడ్ ,అశోక్ గౌడ్ తదితరులు పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు.

## కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి



సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న కాలనీవాసులు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:**
నూతన కార్యవర్గం సభ్యులు కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్ న్యూఇందిరానగర్‌కాలనీ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా నూతన అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, విజయ్, నాగరాజు, కాలనీ అధ్యక్షులు ఉపేందర్, వైస్‌ప్రెసిడెంట్ రాజు, జనరల్‌సెక్రటరీ రాజేందర్, ట్రెసరార్ అరుణ్, ఐలయ్య, నరసింహ,శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.